www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -14 సోమవారం 27 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల**

**ఈనెల 27 నుంచి మే 3 వరకు జరగనున్న ఉత్సవాలు**

**అమరావతిఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి **మిగతా 2లో...**

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి

**రెండో దశలో మండలాలకు విస్తరించండి**

**ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్**

**అన్ని స్థాయిల్లో నిత్యం పర్యవేక్షించాలి**

**: 'సీఎం ప్రజావాణి' సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు (08.12.2023) మహాత్మ జ్యోతిభాఫూలే ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రతి మంగళవారం



## తెలంగాణలో ఎండల ఉగ్రరూపం..

**వడదెబ్బకు నలుగురి బలి**

**రాష్ట్రంలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు**

**మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**నాగర్‌కర్నూల్‌లో పిడుగుపాటుకు ఒక యువకుడి మృతి**

**పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**



## శాంతి చర్చలంటూ అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు

**లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా.**

**. ఆగని ఇజ్రాయిల్ దాడులు**

**దిగ్బంధనాలు, బెదిరింపులతో చర్చలు అసాధ్యం : అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు**



## గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

**రాష్ట్ర ప్రజలు సీఎం పేరెత్తడానికే ఇష్టపడట్లేదు**

**తెలంగాణపై మళ్ళీ కుట్రలు ప్రారంభమయ్యాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో ముఖ్యమంత్రితో సహా కొంత మంది వ్యక్తులు తమకు సరైన గుర్తింపు రావడం లేదని కేసీఆర్‌పై విమర్శలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం అయిన తర్వాత కూడా యాక్టర్లు, యాంకర్ల నుంచి తెలంగాణ ప్రజల వరకు తన పేరెత్తడానికి ఇష్టపడటం లేదన్న ఆక్రోషంతోనే ప్రతిరోజు మాజీ సీఎంపై అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. **మిగతా 2లో...**



## యూరప్ టూర్‌కు జగన్..

**బ్లూ డెనిమ్ షర్ట్, జీన్స్ ప్యాంట్‌తో ట్రెండీ లుక్‌లో జగన్**

**జగన్ కొత్త లుక్‌పై సోషల్ మీడియాలో జోరుగా చర్చ**

**అమరావతి ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి యూరప్ పర్యటనకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన సరికొత్త డ్రెస్సింగ్ స్టైల్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన కొత్త లుక్‌కి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. **మిగతా 2లో...**



## గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి...

**ఈ నెల 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన**

**విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు**

**ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు**

**15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో నిర్మాణం**


**1 గిగావాట్ సామర్థ్యంతో రానున్న హైపర్ స్కేల్ సెంటర్**

**భారీగా ఉపాధి అవకాశాలు.. టెక్ హబ్‌గా ఏపీ**

**అమరావతిఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. 1995-2004 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చిన చంద్రబాబు, ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మరో భారీ టెక్ విప్లవానికి నాంది పలుకుతున్నారు. అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తుండటమే దీనికి నిదర్శనం. **మిగతా 2లో...**



## ఇంధన కొరతపై టాస్క్ ఫోర్స్



**ఎక్కడా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదు: సీఎం చంద్రబాబు**

**ఏపీలో పలు చోట్ల ఇంధన కొరత... పెట్రోల్ బంకుల మూసివేత**

**ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న చంద్రబాబు**

**ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్**

**అనుమతులపై పునరాలోచన చేయాల్సి వస్తుందని వార్నింగ్**

**అమరావతి ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. గత కొన్ని రోజులుగా మొదలైన ఈ కొరత శని, ఆదివారాల్లో తీవ్రమైంది. ఇంధన కొరతతో రాష్ట్రంలో అనేకచోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల బంకులు మూతపడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్టాక్ ఉన్న బంకుల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడ్డ పరిస్థితి నెలకొంది. పనులు మానుకొని సైతం గంటల తరబడి పడిగాపులు కాశారు. స్టాక్ ఉన్నచోట కూడా పరిమితంగానే విక్రయాలు జరిగాయి. **మిగతా 2లో...**




## వైట్‌హౌస్‌లో కాల్పుల కలకలం

**సురక్షితంగా బయటపడిన ట్రంప్ దంపతులు, మంత్రులు**

**సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల అదుపులో నిందితుడు**



**వాషింగ్టన్ ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**
అమెరికా శ్వేతసౌధం సమీపంలో శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటన కలకలం రేపింది. వాషిం గ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో జరిగిన వైట్‌హౌస్ పాత్రికేయుల విందు కార్యక్రమ ంలో ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. అయితే ఈ ఘటనలో ఎవరూ గాయపడ లేదు. కాల్పులు జరిగిన వెంటనే దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్, విదేశాంగ మంత్రి **మిగతా 2లో...**



# వైట్‌హౌస్‌లో కాల్పుల కలకలం

మొదటిపేజీ తరువాయి

మార్కో రుబియోలను అక్కడి నుంచి హుటాహుటిన తరలించా రు. ఐదు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పులు జరిగాయని ఘటనా స్థలంలో ఉన్న కొందరు వ్యక్తులు తెలిపారు. ప్రాణభయం తో అనేక మంది అతిథులు టేబుల్స్ కింద దాక్కున్నారు. షాట్‌గన్, హ్యాండ్‌గన్‌తో పాటు అనేక కత్తులతో వచ్చిన నిందితుడు భద్రతా వలయాన్ని దాటుకొని లోపలికి ప్రవేశించి హఠాత్తుగా కాల్పులు మొదలు పెట్టాడు. కాగా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని, తామంతా క్షేమంగా ఉన్నామని ట్రంప్ చెప్పారు. కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నా రని తెలిపారు. ఇరాన్‌పై తాము జరుపుతున్న యుద్ధానికి, ఈ దాడికి సంబంధం ఉన్నదని తాను అనుకోవడం లేదని అన్నారు. అయితే ఏదీ చెప్పలేమని వ్యాఖ్యానించారు.

**ప్రత్యక్షసాక్షి కథనం ప్రకారండ**

కాల్పులు జరిపేందుకు పథకాన్ని రూపొందించుకున్న నిందితుడు హోటల్ లోనే ఆయుధాన్ని సిద్ధం చేసుకున్నాడని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. శీతల పానీయాలు ఉంచే గది సమీపంలో పెద్దగా భద్రతా ఏర్పాట్లు ఉండవని తెలుసుకున్న నిందితుడు కోలో టామోస్ అలెన్ అక్కడే దాక్కున్నాడని, ఓ బ్యాగు నుంచి పొడవైన తుపాకీని బయటికి తీశా డని, ఆ తర్వాత ఆకస్మికంగా విందు జరుగుతున్న బాల్ రూమ్ వైపు ఆ తుపాకీ పట్టుకొని పరుగులు తీశాడని వివరించా రు. ఆ వెంటనే విచక్షణా రహితంగా అన్ని వైపులా కాల్పులు జరిపాడని తెలిపారు. దీంతో అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా దళాలు అతనిని పట్టుకునేందుకు పరుగులు తీశారు.

**ఉన్నత విద్యావంతుడే కానీ**

డొనాల్డ్ ట్రంప్, ఆయన క్యాబినెట్ సహచరులు హాజరైన విందులో కాల్పుల కు పాల్పడిన నిందితుడు ఒక ఉన్నత విద్యావంతుడని తెలిసింది. దర్యా ప్తు బృందాలు అతనిని కోలో టామోస్ అలెన్‌గా గుర్తించారు. అతను కాలిఫోర్ని యాలోని లాస్ ఏంజెల్స్ శివారులో ఉన్న టోరెన్స్ ప్రాంతానికి చెందిన వాడు. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీలో 2017లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ చదివాడు. విద్యార్థిగా ఉన్న సమయంలోనే వీల్‌చైర్స్‌కు అత్యవసర బ్రేకులను ప్రయోగాత్మకంగా తయారు చేసి ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. 2018లో ఓ వీడియో గేమ్‌ను తయారు చేసి ట్రేడ్‌మార్క్ కోసం రిజిస్టర్ చేసుకున్నాడు. ఇటీవలే 'ఫస్టలా' పేరిట ఇంకో వీడియో గేమ్‌ను కూడా రూపొందిం చాడు. 2014లో జెట్ ప్రొపల్షన్ ల్యాబ్‌లో నాసా నిర్వహించిన ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ప్రస్తుతం ఓ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. 2024 డిసెంబరులో టీచర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యాడు కూడా. అతను డెమొక్రటిక్ పార్టీ సానుభూతిపరుడని తెలుస్తోంది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలా హారిస్ ప్రచారానికి పాతిక డాలర్ల విరాళం ఇచ్చాడని ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ రికార్డులలో ఉంది. కాగా లాస్ ఏంజెల్స్ శివారులోని టోరెన్స్‌లో అలెన్ నివసిస్తున్న ఇంటి వద్దకు చేరుకున్న ఎఫ్‌బీఐ ఏజెంట్లు ఆ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. పలువురు పాత్రికేయులు కూడా అక్కడికి చేరుకున్నారు.

**ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావు లేదు**
**వాషింగ్టన్ ఘటనపై ప్రపంచ నేతలు**

శ్వేతసౌధం కరస్పాండెంట్ల డిన్నర్ కార్యక్రమంలో జరిగిన కాల్పుల ఘటన నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన మంత్రిమండలిలోని కీలక సభ్యులు సురక్షితంగా బయటపడడంపై ప్రపంచ దేశాల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావు లేదని వారు స్పష్టం చేశారు. కాల్పుల ఘటన నుంచి అమెరికా నేతలు క్షేమంగా బయటపడడం తనకు ఊరట కలిగించిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా అమెరికాలో జరిగిన దాడిని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఖండించారు. హింస దేనికీ మార్గం కాదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ అన్నారు. శాంతి విలువలను సమర్థించే ప్రజలకు హింస ఎన్నటికీ మార్గం కాదని వెనిజులా అధ్యక్షురాలు రోడ్రిగుయెజ్ చెప్పారు. దాడి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని తైవాన్ అధ్యక్షుడు చింగ్ టే తెలిపారు. కాగా అమెరికాలో పార్టీలకు అతీతంగా చట్టసభ సభ్యులందరూ దాడిని ఖండించారు.

# రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి

మొదటిపేజీ తరువాయి

'సీఎం ప్రజావాణి' కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలను, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్‌స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత మండల స్థాయిలో నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలను ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని సూచించారు. సంబంధిత విభాగాలకు పంపించి, వాటి పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు**

ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలన్నారు. ఆలస్యం జరగకూడదని సూచించారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం అన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణి కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

**అవసరమైతే అప్పీల్ వ్యవస్థ**

ఒకస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, పై స్థాయి అధికారికి అర్జీ అందేలా, ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫి?ర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతిని తెలుసుకునేలా వీలుండాలన్నారు. ఎక్కడైనా ఆలస్యం జరిగితే, సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతోందన్నారు. కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ఇంధన కొరతపై టాస్క్ ఫోర్స్

మొదటిపేజీ తరువాయి

కొన్నిచోట్ల లారీకి రూ.5 వేలు, ట్రాక్టర్‌కు రూ.1,500, స్కూటర్‌కు రూ.200 చొప్పున ఇంధనం నింపుతామని బంకులు బోర్డులు పెట్టాయి. డిమాండ్‌కు తగ్గట్టుగా ఆయిల్ కంపెనీల నుంచి బంకులకు సరఫరా రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పౌరసరఫరాల శాఖ కమిషనరు కె కన్నబాబు వెల్లడించారు. ప్రతిరోజూ 6,300 కిలో లీటర్ల పెట్రోల్, 9,048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు సాగుతున్నాయని తెలిపారు. అయితే శనివారం పెట్రోల్ 8,489 కిలో లీటర్లు, డీజిల్ 10,556 కిలో లీటర్ల అమ్మకాలు సాగాయని ఆ శాఖ కమిషనర్ వివరించారు. స్టాక్ అందుబాటులోనే ఉందని, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నుంచి సరఫరా తగ్గడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. సరఫరా పెంచాలని ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, సోమవారం సాయంత్రం నాటికి సాధారణ పరిస్థితికి చేరుకుంటుందని చెప్పారు. సరఫరా తగ్గడంతో రాష్ట్ర వ్యాప్తంగా 421 బంకులు మూతపడ్డాయని ప్రభుత్వం చెబుతుంటే పెట్రోల్ బంకు ఓనర్స్ అసోసియేషన్ మాత్రం సుమారు 1,500 వరకు మూతపడ్డాయని చెబుతోంది. ఇంధన కొరత వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సరుకు రవాణా చేసే వాహనాలు డీజిల్ కోసం వారి దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితులు వల్ల నాలుగు రోజుల్లో చేరాల్సిన సరుకు రవాణా లారీలు 6 రోజులకు చేరుతున్నాయని ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరయ్య తెలిపారు.

**రైతులకు కూపన్ విధానం : సీఎం చంద్రబాబు**

పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో డిమాండ్‌కు తగ్గ సరఫరా ఉండేలా, సోమవారంలోగా రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని అధికారులను, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇంధన కొరతపై ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కంపెనీలు రిటైల్ ఔట్ లెట్ల మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ కంపెనీల అసంబద్ధ నిర్ణయాల కారణంగా ప్రజలు ఇబ్బంది పడితే సహించేది లేదన్నారు. గురువారమే సమస్యను గుర్తించామని ముఖ్యమంత్రితో అధికారులు చెప్పగా.. అప్పుడే పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు ఎందుకు తీసుకోలేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రైతులకు కూపన్ విధానం ప్రవేశపెట్టే ఆలోచన కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులు చేయాలని సూచించారు. ప్రతి బంకు దగ్గర రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటుతోపాటు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు.

# గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత పిల్లుట్ల రఘు, హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు దాటినా కనీసం ప్రస్తావించడం లేదన్నారు. జేమ్స్ బాండ్ల మాదిరి బాండ్ పేపర్లు రాసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పారన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ సమస్యను 60 ఏండ్లల్లో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా తరాలకు తరాలనే అంగవైకల్యానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ప్రారంభించి మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌ను నల్లగొండనుంచి తరిమి కొట్టామన్నారు. జిల్లా రైతాంగం నీళ్ల కోసం వందల బోర్లు వేసి అష్టకష్టాలు పడే పరిస్థితి నుంచి పంట పొలాలకు సాగునీరు అందించేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.దేశానికే తలమానికంగా నిలబడే యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని చరిత్రలో నిలిచిపోయేలా రూ.1,800 కోట్లతో అత్యద్భుతమైన పుణ్యక్షేత్రంగా తయారు చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరువు కాటకాలతో ఇబ్బంది పడ్డ నల్లగొండ లాంటి జిల్లా అత్యధిక వరి ధాన్యం పండించే స్థాయికి వెళ్లిందంటే బీఆర్ఎస్ పరిపాలన ఫలితమేనన్నారు. అప్పు చేసిండు అని చెప్పే కాంగ్రెస్ నేతలు రెండేండ్లలో రేవంత్ రెడ్డి రూ.3.7 లక్షల కోట్ల అప్పు తీసుకువచ్చి ఇప్పటిదాకా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టులకు, కమిషన్లకే ఖర్చు పెట్టారని మండిపడ్డారు. 2023 సాధారణ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన స్కైరూట్ కంపెనీకి రిబ్బన్ కట్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు కమల్ హాసన్ ను మించిన నటులున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ పైన మళ్ళీ కుట్రలు ప్రారంభమయ్యాయనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా, ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు వైభవంగా జరగనున్న పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. వారి వెంట వచ్చిన ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహూకరించారు.

ఆహ్వానాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను, ఆలయ ఛైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# యూరప్ టూర్‌కు జగన్..

మొదటిపేజీ తరువాయి

అర్ధరాత్రి బెంగళూరు విమానాశ్రయం నుంచి ఆయన కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లారు. యూరప్‌లోని పలు దేశాల్లో పర్యటించేందుకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు ఆదేశాల ప్రకారం మే 15వ తేదీ వరకు ఆయన యూరప్‌లోనే గడపనున్నారు. వాస్తవానికి ఈనెల 20నే ఈ పర్యటన మొదలుకావాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఐదు రోజులు ఆలస్యమైంది.ఈ పర్యటనలో జగన్ డ్రెస్సింగ్ స్టైల్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రాజకీయ కార్యక్రమాల్లో సాధారణంగా తెల్లటి చొక్కా, ఫార్మల్ ప్యాంటు, సాధారణ చెప్పులతో కనిపించే జగన్.. ఈసారి అందుకు భిన్నంగా ట్రెండీ లుక్‌లో దర్శనమిచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఆయన బ్లూ డెనిమ్ షర్ట్, బ్లూ జీన్స్ ప్యాంట్, షూస్ ధరించి కనిపించారు.

ఎయిర్‌పోర్టులో జగన్‌ను ఈ కొత్త లుక్‌లో చూసిన ప్రయాణికులు, అభిమానులు ఆశ్చర్యపోయారు. ఆయనతో ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. ప్రస్తుతం ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి

# తెలంగాణలో ఎండల ఉగ్రరూపం..

## వడదెబ్బకు నలుగురి బలి

**ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**తెలంగాణలో సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో జనం అల్లాడిపోతున్నారు. వడదెబ్బ కారణంగా శనివారం ఒక్కరోజే నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. హనుమకొండ జిల్లాకు చెందిన సాదుల నరహరి (58), వరంగల్‌కు చెందిన ఎండీ యాకూబీ (63), మంచిర్యాల జిల్లా వాసి కొట్రంగి జయరాం (40), సూర్యాపేట జిల్లాకు చెందిన మామిడి నరసింహ (51) వడదెబ్బతో మరణించారు. వీరంతా పనులకు వెళ్లి అస్వస్థతకు గురైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు.మరోవైపు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా 44.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. కుమరంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల్లోని పలుచోట్ల 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కామారెడ్డి, ఆదిలాబాద్, భూపాలపల్లి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఎండల తీవ్రత కొనసాగుతోంది.నాగర్‌కర్నూల్ జిల్లాలో పిడుగుపాటుకు ఓ యువకుడు మృతి చెందాడు. బల్మూరు మండలం మైలారం గ్రామానికి చెందిన గట్టు సలేశ్వరం (19) పొలంలో గేదెలను కాస్తుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలు కావడంతో రక్షణ కోసం తాటిచెట్టు కిందకు వెళ్లాడు. అదే సమయంలో పిడుగు పడటంతో అక్కడికక్కడే మరణించాడు.

## శాంతి చర్చలంటూ అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు

**టెహ్రాన్ : ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నా యనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింపజేస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినాడఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతిచర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. శనివారం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతిచర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు.

# గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి...

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 28వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదు, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖను మార్చబోయే ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్నాలజీ పటంలో విశాఖ నగరానికి శాశ్వత స్థానం లభించనుంది. ఫలితంగా, పోర్టు నగరంగా ప్రసిద్ధి చెందిన విశాఖ, ఇకపై "డేటా సిటీ"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

**దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ**

గూగుల్ ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 1.25 లక్షల కోట్లు) భారీ పెట్టుబడి పెట్టనుంది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో (ఎఫ్‌డీఐ) ఒకటిగా నిలవనుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ డేటా సెంటర్, రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఊతమివ్వనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తుండటంతో, ఇలాంటి భారీ ప్రాజెక్టులు వేగంగా కార్యరూపం దాల్చుతున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న సబ్-సీ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నుంచి నేరుగా వివిధ దేశాలకు డేటా కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది డేటా సెంటర్ల ఏర్పాటుకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**వేలాది ఉద్యోగాలు, సమగ్ర ఏఐ ఎకోసిస్టమ్**

ఈ భారీ ప్రాజెక్టును తర్లువాడ, అడవివరం, రాంబిల్లి ప్రాంతాల్లో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా వంటి సంస్థలు కూడా భాగస్వాములుగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ-గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలన్న ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. గూగుల్ డేటా సెంటర్ కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాదు. ఇది రాష్ట్ర యువతకు వేలాదిగా నాణ్యమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఆపరేషన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైంటిస్ట్, క్లౌడ్ ఆర్కిటెక్చర్ వంటి అధునాతన రంగాల్లో నిపుణులకు భారీగా డిమాండ్ ఏర్పడనుంది. దీంతోపాటు, పవర్ సిస్టమ్స్, కూలింగ్ టెక్నాలజీ, సర్వర్ తయారీ, నెట్‌వర్కింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది రాష్ట్రంలో ఒక సమగ్రమైన ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దారితీస్తుంది.

**అంతర్జాతీయ హంగులతో అభివృద్ధి**

గూగుల్ ఏఐ క్లౌడ్ సేవలతో విశాఖ ఆసియాలోనే ఒక ప్రధాన కేంద్రంగా మారనుంది. దీంతో ఐటీ స్టార్టప్‌లు, రీసెర్చ్ సెంటర్లు, సెమీకండక్టర్ కంపెనీలు విశాఖకు క్యూ కట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ డేటా సెంటర్లకు అవసరమైన గ్రీన్ ఎనర్జీని సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు కూడా త్వరలో అందుబాటులోకి రానుండటంతో విశాఖ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా మార్చే ప్రయాణంలో గూగుల్ రాక ఒక పెద్ద ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 27 ఏప్రిల్ 2026

# ప్రజా సమస్యలను తెలుసుకున్న సిపిఎం



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబర్ పేట్ జోన్ లో తులసి రామ్ నగర్ లంకలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ,బస్తీ లో రోడ్లు, డ్రైనేజ్, లో కరెంటు మంచినీళ్లలో డ్రైనేజీ వాటర్ పై సమస్యలతో పాటు ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు,200 యూనిట్ ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు,ఓల్డ్ ఏజ్,వికలాంగుల పింఛన్,ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి సభ్యులు మహేందర్,నగర కమిటీ సభ్యురాలు వరలక్ష్మి,ఏసు, రాయిస్,జెమిస్, మహేష్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదులపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని ఈదులపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షంతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో నిండాలని,ప్రజలందరికీ ఆరోగ్యం,ఐశ్వర్యం,ఐక్యత కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి గ్రామ సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, మోత్కులగూడ సర్పంచ్ లావణ్య రమేష్,మోత్కులగుడ మాజీ సర్పంచ్ నరసింహులు,ఈదులపల్లి ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జయరాం గౌడ్,నర్సిములు గౌడ్,వార్డు మెంబెర్స్,కుమారస్వామి,రాలబండి. అనూష శ్రావణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్,జి. హనుమంత్ గౌడ్,మౌనిక ప్రవీణ్,బస్వ శేఖర్,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచంపల్లి శ్రీధర్ ఆత్మీయ సమ్మేళనం



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**వనస్థలిపురంలోని కిన్నెరగ్రాండ్ హోటల్లో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుక ఎన్నికైన పోచంపల్లి శ్రీధర్ ప్రముఖ కార్టూనిస్ట్ ఈనాడు దినపత్రికలో 40 సంవత్సరాలు పైన పని చేసిన వీరి సేవలకు గుర్తించి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు వీరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం మన పాఠకులకు తెలిసిన విషయమే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు కిన్నెరగ్రాండ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఈనాడు రామోజీరావు కుమారుడు కిరణ్ , రామోజీరావు మనుమడు ప్రముఖ హాస్య నటుడు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, శ్రీధర్ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పోచంపల్లి మండలం జిబ్లాక్ పల్లి గ్రామంలోజన్మించి 40 సంవత్సరాలకు పైన ఈనాడు లో కర్టునిస్టుగా చేసి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు గాని నియమించడం ఆ గ్రామంలో నివసించే వారికే కాక ఉమ్మడి నల్గొండ జిల్లా వాసులందరికీ ఆనందంగా ఉందంటూ ఈ సందర్భంలో చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పోచంపల్లి వంశంస్తులో పోచంపల్లి విద్యాసాగర్ రావు, పోచంపల్లి అరవిందరావు,పోచంపల్లి ప్రేమ్ సాగర్ రావు, పోచంపల్లి రఘురాం రావు,పోచంపల్లి వెంకట్రామ్ రావు,పోచంపల్లి మధుసూదన్ రావు,పోచంపల్లి విక్రమ్,చకిలం నరసింహారావు,పోచంపల్లి అక్కాచెల్లెళ్లు, చిన్ననాటి మిత్రులు బంధువర్గం పాల్గొని శ్రీధర్ రావును ఘనంగా సన్మానించారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో సత్తా చాటిన షాద్ నగర్ బుడోకాన్ కరాటే విద్యార్థులు..

### షాద్ నగర్ నుండి 33 మంది పాల్గొనడం విశేషం..

### గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో భాగస్వామ్యం.. - విద్యార్థులను అభినందనలకు వెల్లువ..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్రంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ మహత్తర ఈవెంట్ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చేలా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఒక కొత్త రికార్డు సృష్టించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1200కి పైగా కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కరాటే ప్రదర్శనలో భాగంగా పాల్గొన్న సభ్యులు కేవలం 20 నిమిషాల వ్యవధిలో 40 సార్లు "కతా" ప్రదర్శన చేయడం విశేషంగా నిలిచింది. ఈ సమూహ ప్రదర్శన క్రమశిక్షణ, సమన్వయం, శారీరక దృఢత్వానికి ప్రతీకగా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ గొప్ప కార్యక్రమంలో వైబీకెస్ఐ యాదవ్ భుడోకన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్, షాద్ నగర్ నుండి మొత్తం 33 మంది సభ్యులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఈ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం గర్వకారణంగా నిలిచింది. క్లబ్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు గోపి,వినయ్, హర్షిక,రాహుల్, ఉప్తేజ్ వంటి ప్రముఖ శిక్షకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ శిష్యులకు మార్గనిర్దేశం చేశారు. వారి శిక్షణ, క్రమశిక్షణతోనే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం డెప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో అత్యంత సమర్థంగా నిర్వహించబడింది. ఆయన మార్గదర్శకత్వం, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ వల్ల ఈ భారీ ఈవెంట్ విజయవంతమైంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులు మాట్లాడుతూ, ఇలాంటి అంతర్జాతీయ స్థాయి వేదికపై ప్రదర్శన ఇవ్వడం తమకు ఎంతో గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రదర్శనతో దేశానికి పేరు తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు. స్థానికంగా షాద్ నగర్ ప్రాంతానికి చెందిన ఈ క్రీడాకారుల విజయాన్ని చూసి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. యువత క్రీడల వైపు మళ్లి శారీరక,మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైన సందేశం వెళ్లింది. మొత్తంగా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే ఈవెంట్ కేవలం ఒక రికార్డు మాత్రమే కాకుండా,యువతలో క్రమశిక్షణ,పట్టుదల,కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే నమ్మకాన్ని పెంచిన ప్రేరణాత్మక కార్యక్రమంగా నిలిచింది.

# షాద్ నగర్ వాసవి మాత ఆలయంలో జయంతి

## ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఆర్యవైశ్యులపై మొదటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి అభిమానం.. అందుకే వాసవి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని వాసవి మాత ఆలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైన రోజు అని ఆయన పేర్కొన్నారు. వాసవి మాతకు 4644 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడ అమ్మవారికి ఆలయాన్ని కూడా నిర్మించారని,ఇందుకు దాతలు ప్రధాన రహదారిపై స్థలాన్ని కేటాయించడం వారి భక్తికి నిదర్శనం అని అన్నారు. ఏ పూజ చేసిన,ఏ దేవుడిని ఆరాధించిన భక్తిశ్రద్ధలతో చేయాలని,భక్తి పారవశ్యమైన సంకల్పంతో ముందుకు సాగితే ఆ దేవుడి, దేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్య వైశ్యులు కులదైవంగా భావించే కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. వ్యాపార రంగంలో ఎప్పుడూ ఉన్నత స్థాయిలో ఉండే ఆర్యవైశ్యులకు వాసవి మాత ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్,కౌన్సిలర్లు అగునూరు విశాల,మురళీమోహన్ (అప్పి),రాజు నాయక్,దిలీప్ కుమార్,ముబారక్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్,మల్లిపెద్ది శ్రీనివాస్,సరే రమేష్,యంసాని శ్రీనివాస్,ఆగిరి రవికుమార్,దండు శిరీష శ్రీనివాస్,ఉప్పల శ్రీనివాస్,దండు రామ్మోహన్,పాటి నవీన్ జాంగారి రవి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
వనస్థలిపురంలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు
వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వాసవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా,గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ గుప్తా,అధ్యక్షులు కిరణ్ కుమార్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ గుప్తా,కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా,ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ గుప్తా,సుధాకర్ గుప్తా,సహాయ కార్యదర్శి కిరణ్ గుప్తా,మల్లికార్జున గుప్తా,నిర్వాహ కార్యదర్శి ఆనంద్ గుప్తా
స్థానిక నాయకులు,కాలనీవాసులు,మహిళలు,యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇండ్ల గణన కు సంబంధించిన పోస్టర్ ను రిలీజ్ చేసిన రంగారెడ్డి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి







**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ఈ నెల 26వ తేదీ (ఆదివారం) నుండి భారత ప్రభుత్వం జన గణన 2027 లో బాగంగా ప్రారంభమయ్యే మొదటి దశ ఇండ్ల జాబితా అలాగే ఇండ్ల గణన యొక్క స్వీయ నమోదు ప్రక్రియలో జిల్లా ప్రజలు, అధికారులు బాధ్యతగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.
ఆదివారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. శ్రీనివాస్, డి.ఆర్.ఓ సంగీత లతో కలిసి ఇండ్ల గణన కు సంబంధించిన పోస్టర్ ను రిలీజ్ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఇండ్ల గణన యొక్క స్వీయ గణన ద్వారా తమ వివరాలను పోర్టల్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజలు అందరూ ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల గణన స్వీయ నమోదు కోసం ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. https://se.census.gov.in పోర్టల్ ద్వారా ఎవరికి వారు ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భారత ప్రభుత్వం జన గణన 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు. మొదటి దశలో మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు. రెండవ దశలో 2027 ఫిబ్రవరి 9వ తేదీ నుండి 28 వ తేదీ వరకు జనాభా గణన, కులగణన ఉంటుందన్నారు.
ఇందులో భాగంగానే ఈ నెల 26 నుండి ఇండ్ల గణన యొక్క స్వీయ గణన ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కోరారు.
ఇండ్ల గణన కోసం 11.05.2026 నుండి 09.06.2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని, ఇండ్ల గణన కు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ అనేది రాష్ట్రంలో ఇండ్ల గణన ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజులు ముందు నుంచి ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు
స్వీయ గణనలో భాగంగా పౌరులు సెన్సస్ పోర్టల్ లో ఉన్న 33 ప్రశ్నలకు వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్వీయ గణన గురించి యువత, విద్యార్థులు అందరికీ అవగాహన కలిగించాలని అన్నారు ఈ డేటా ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. మొదటిసారిగా ఈ ప్రక్రియ డిజిటల్ రూపంలో జరుగుతోందని అన్నారు.
ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఎప్పుడైనా వివరాలను నమోదు చేయవచ్చని తెలిపారు. స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు తగ్గుతాయని, సమయం ఆదా అవుతుందని చెప్పారు. నమోదు అనంతరం ఐ.డి. జనరేట్ అవుతుందని, దానిని స్క్రీన్‌షాట్ తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు. ఎన్యూమరేటర్ వచ్చినప్పుడు ఆ ఐ.డి.ని చూపిస్తే జనాభా గణన ప్రక్రియ సులభంగా వేగవంతమవుతుందని చెప్పారు.


**సెల్ఫ్ ఎన్యూమరేషన్: ఆన్‌లైన్‌లో నమోదు విధానం (దశల వారీ ప్రక్రియ)**

మీ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఇంట్లోనే ఉండి మీ కుటుంబ వివరాలను సులభంగా నమోదు చేయడానికి ఈ క్రింది స్టెప్స్ ఫాలో అవ్వండి:
**దశ 1 (వెబ్‌సైట్):** ముందుగా భారత ప్రభుత్వ అధికారిక సెన్సస్ పోర్టల్ se.census.gov.inను ఓపెన్ చేయండి.
**దశ 2 (భాష ఎంపిక):** వెబ్‌సైట్‌లో కుడివైపు పైన మీ ప్రాంతీయ భాష (తెలుగు లేదా ఇంగ్లీష్) ఎంచుకోండి.
**దశ 3 (లాగిన్):** మీ మొబైల్ నంబర్ ఎంటర్ చేసి, దానికి వచ్చే ఓటీపీ (OTP వెరిఫికేషన్) ద్వారా పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.
**దశ 4 (చిరునామా):** మీ రాష్ట్రం, జిల్లా, పిన్ కోడ్ అదేవిదంగా మీ గ్రామ/వార్డు వివరాలను ఎంచుకుని, డిజిటల్ మ్యాప్‌పై (జియో-మ్యాపింగ్) మీ ఇంటిని కచ్చితంగా గుర్తించండి.
దశ 5 (ప్రశ్నావళి): స్క్రీన్ పై కనిపించే సెన్సస్ సంబంధిత ప్రశ్నలకు (హౌస్ లిస్టింగ్ &చ డెమోగ్రాఫిక్స్) మీ కుటుంబ సభ్యుల ఆధారంగా సరైన సమాధానాలు ఇవ్వండి.
**దశ 6 (సబ్‌మిషన్ & SE ID):** వివరాలన్నీ ఒకసారి సరిచూసుకుని 'సమర్పించు' నొక్కండి. వెంటనే మీ మొబైల్‌కు ఒక కన్ఫర్మేషన్ మెసేజ్ మరియు »SE ID» (Self Enumeration ID) నంబర్ వస్తుంది. ఆ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరుచుకోండి.
జనగణనలో అడిగే ముఖ్యమైన ప్రశ్నలు (మాస్టర్ డేటా క్యూస్షన్స్ )
మీరు ఆన్‌లైన్‌లో ఫారమ్ నింపేటప్పుడు ఇళ్లు అలాగే కుటుంబానికి సంబంధించి మొత్తం 31 ప్రశ్నలు అడుగుతారు. వాటిలో ముఖ్యమైనవి కింది పట్టికలో చూడవచ్చు:
(వర్గం) అడిగే ప్రధాన ప్రశ్నలు (ముఖ్య ప్రశ్నలు)
ఇంటి వివరాలు (హౌసింగ్) ఇంటి నంబర్, గోడలు/పైకప్పు మెటీరియల్, సొంతమా/అద్దెక, గదుల సంఖ్య.
కుటుంబ వివరాలు (డెమోగ్రాఫిక్స్) మొత్తం సభ్యులు, యజమాని పేరు/లింగం, ఎస్సీ/ఎస్టీ/ఇతర కేటగిరి.
మౌలిక సదుపాయాలు (సౌకర్యాలు)
త్రాగునీటి వనరు, మరుగుదొడ్డి (వంట (ఎల్ పి జి), విద్యుత్. ఆస్తులు/గ్యాడ్జెట్స్ (ఆస్తులు)
ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, టెలివిజన్, ద్విచక్ర/నాలుగు చక్రాల వాహనాలు.
**ముగింపు**
మీరు ఆన్‌లైన్‌లో (స్వీయ గణన) వివరాలను విజయవంతంగా నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వ ఎన్యూమరేటర్ (గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది లేదా టీచర్) భౌతికంగా మీ ఇంటికి వస్తారు. అప్పుడు మీరు ఆన్‌లైన్ ద్వారా పొందిన 'ఎస్‌ఈఐడి' నంబర్‌ను వారికి చూపిస్తే సరిపోతుంది . వారు తమ డివైజ్‌లో మీ వివరాలను క్రాస్-వెరిఫై చేసి ఫైన కన్ఫర్మేషన్ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కే .శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి టి.ఎల్ సంగీత, జిల్లా సెన్సస్ ఇన్చార్జి శిరీష, ఎన్నికల/సెన్సస్ విభాగం అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

## కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ఈ నెల 27 నుండి మే 5 వరకు బాలల భద్రత & రక్షణ అలాగే మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు" కార్యక్రమాన్నీ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఐసిడిఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులతో బాలల భద్రత & రక్షణ అదేవిదంగా మాదకద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు" పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన మూడు అంశాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఈ నెల 27 (సోమవారం) నుండి జరగనున్న "బాలల భద్రత & రక్షణ అలాగే మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు" యొక్క రోజువారీ కార్యక్రమాలలో అధికారులు అందరూ ఇదే స్పూర్తి తో పాల్గొని సమర్థవంతంగా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.
రంగారెడ్డి జిల్లా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' ద్వారా నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని బాలల భద్రత & రక్షణ మరియు మాదక ద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డిప్యూటీ కలెక్టర్ కె శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి ఆర్డీవోలు తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఆర్సి ట్రేడర్స్ మార్ట్ ప్రారంభం



**హయత్ నగర్, (ప్రజావినికిడి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మునగనూరు పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏఆర్సి ట్రేడర్స్ మార్ట్ భవిష్యత్తు అనే ప్రోడక్ట్తో నూతన ఒరవడితో హోల్‌సేల్ ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్, రాష్ట్ర ఏఐసిసి నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర యువ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించడం ముఖ్య లక్ష్యమని తెలిపారు. నిర్వాహకుడు హనుమర్ల వీర బ్రహ్మచారి మాట్లాడుతూ హోల్‌సేల్, రిటైల్ విధానంలో అన్ని రకాల సరుకులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇంటికి అవసరమైన పప్పులు, దినుసులు, జనరల్ స్టోర్‌కు సంబంధించిన వస్తువులు ఒకేచోట లభిస్తాయని తెలిపారు. ఎమ్మార్పీ ధరపై 5 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని, ఈ ఆఫర్ నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త -ఆర్య వైశ్యులకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల..**





**సికింద్రాబాద్,(ప్రజావినికిడి):**
ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు సర్వలోకాలకు కలగాలని కోరుకుంటూ,
ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యాలు చేకూరాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా.. సికింద్రాబాద్ ఐవిఎఫ్ మియాపూర్, ప్రగతి నగర్, గాజులరామారం, నర్సాపూర్, మగ్దూమ్‌నగర్ (హెచ్ఎంటీ), బచ్చుపల్లి, రాంపల్లి ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో ఆయన హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ప్రతి ప్రాంతంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ఎన్నో యేండ్ల ఆకాంక్ష ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అలాగే వాసవి మాత జయంతి నీ అధికారికంగా చేయడం తో 25 లక్షల మంది ఆర్య వైశ్యుల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రోజు అధికారిక పండుగ చేసుకోవడం సంతోషం అని ఆయన అన్నారు .వాసవి మాత త్యాగం, అహింసా సిద్ధాంతం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం పెంపొందించడానికి అమ్మవారి బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. యువత కూడా ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సాంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.
అలాగే, ప్రతి ప్రాంతంలో నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు అన్నదానం, ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమాల్లో పబ్బ చంద్రశేఖర్ కట్ట రవికుమార్, కాటారం శ్రీనివాస్, బి.రవి కుమార్ ఐవిఎఫ్ సికింద్రాబాద్ ప్రెసిడెంట్ నవీన్ ఆర్య వైశ్య సంఘం నాయకులు, వాసవి సేవా సంఘ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సబ్ కలెక్టర్ గా కిరణ్మయి కొప్పిశెట్టి.



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

# మోడీ సరళీకరణ విధానాలతో ముప్పు








**రైతు వ్యతిరేక చట్టాలను తిప్పుకొట్టడంలో ఏఐకేఎస్ కీలకం**

**బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో 10 లక్షల ఆత్మహత్యలు**

**సహజ పోరాట యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ**

**ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తకావిష్కరణ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జుకృష్ణన్, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజావినికిడి):** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు దేశానికి ముప్పుగా పరిణమించాయని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జుకృష్ణన్ పేర్కొన్నారు. ఈ విధానాల కారణంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించటంలో ఏఐకేఎస్ కీలకంగా వ్యవహరించిందని చెప్పారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తిప్పి కొట్టడంలో ఏఐకేఎస్ పోషించిన పాత్ర రైతు సంఘాల ప్రశంశలు అందుకుందని వివరించారు. మార్క్సిస్టు యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ 34వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తకావిష్కరణ సభకు విజ్జుకృష్ణన్, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావుతో కలిసి మాట్లాడారు. మోడీ పాలనలో ఆదివాసీలు, దళితులపై దాడులు అధికమయ్యాయి అని అన్నారు. మహారాష్ట్రలో రైతుల దుస్థితి గురించి చెబుతూ... నాసిక్ నుంచి ముంబై వరకు సాగిన యాత్ర ఘటనలను ఉదాహరించారు. **1930 నాటి పరిస్థితులు పునరావృతం :** 1930 నాటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని విజ్జుకృష్ణన్ వ్యాఖ్యానించారు. 1933లో హిట్లర్ ఫాసిస్ట్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. పాసిజానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ నిలిచిందన్నారు. అదే సమయంలో ఏలూరి లక్ష్మీనారాయణ వంటి కమ్యూనిస్టు యోధులు ఉద్యమ అరంగేట్రం చేశారని తెలిపారు. రాయల్ సోల్జర్లా వ్యవహరించి నియంత పోకడలను తిప్పికొట్టగలిగారని చెప్పారు. ఉద్యమం లేని చోట సృష్టించటం గొప్ప విషయమని పేర్కొన్నారు. నేటి నాయకత్వం నాటి నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. **పోరాట స్ఫూర్తిని రగిలించిన నాయకులు ఏలూరి :** 'మీరు ఎక్కడ కూర్చున్నారు అక్కడే కూర్చుంటే మీ కాళ్లకు ఉన్న సంకెళ్ల గురించి తెలియదు... మీరు ఎప్పుడైతే కదులుతారో అప్పుడే ఆ సంకెళ్ల గురించి తెలుస్తుంది' అలా నిరంతరం కదిలి పోరాట స్ఫూర్తిని రగిలించిన వ్యక్తి ఏలూరి లక్ష్మీనారాయణ... ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. ఏలూరి తండ్రి అనంతరామయ్య స్వాతంత్ర్య సమరయోధులు బహుశా ఆయన తండ్రే ఆయనకు స్ఫూర్తి అయి ఉండవచ్చు. ఏలూరి సతీమణి జయమ్మ గారు నిర్వహించిన పాత్ర చెప్పుకో దగినది. బండారు చందర్ రావు, బత్తుల భీష్మారావు వంటి వారితో కలిసి ఉద్యమాన్ని కాపాడటానికి ఏలూరి పాటుపడిన విధానం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏలూరి లక్ష్మీనారాయణకు విప్లవ జోహార్లు తెలిపారు. **మోడీ ఆర్థిక విధానాలు – మతోన్మాదంతో ప్రమాదం : తమ్మినేని** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు – మతోన్మాదం దేశానికి తీవ్ర ప్రమాదం అని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. మోడీ బానిసత్వం వల్ల ప్రపంచానికి నాయకత్వం వహించే అవకాశాన్ని ఇండియా కోల్పోతుందని చెప్పారు. ప్రజల్లో ఉన్నాడా? లేదా? అనేదే కమ్యూనిస్టుకి ప్రామాణికమని, అలా ప్రజల్లో ఉండి పోరాడిన యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎప్పుడూ ఉంటాయని, కష్టాలు వచ్చినప్పుడు నిలబడిన వాడే నిజమైన కమ్యూనిస్టన్నారు. ఐదువేల సంవత్సరాల నాగరికత ఉన్న ఇరాన్ ను నాశనం చేయాలనే అమెరికా కుట్రను ఇరాన్ తిప్పి కొడుతోందంటే... దీని వెనుక చైనా, ఎర్ర జెండా ఉండటమే కారణమన్నారు. అమెరికా దెబ్బతిన్నాక డాలర్ దెబ్బతినక తప్పదని, ప్రపంచం కమ్యూనిజం వైపు చూడటం తథ్యమన్నారు. సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించే రీతిలో మోడీ లేడని తెలిపారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. ఏలూరి సతీమణి జయమ్మ, కూతుళ్లు అరుణ, వరలక్ష్మికి తమ్మినేని సానుభూతి ప్రకటించారు. **ఉత్తమ కమ్యూనిస్టు లక్షణాలన్నీ ఏలూరిలో... : పోతినేని** ఉత్తమ కమ్యూనిస్టు లక్షణాలన్నీ ఏలూరి లక్ష్మీనారాయణ లో ఉన్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఏలూరి జీవితాంతం వర్గ పోరాటాలే నిర్వహించారని, వాటిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వెళ్లిన చోటల్లా దాడులు జరుగుతున్నా ఏమాత్రం వెరవకుండా ముందుకు వెళ్లారని తెలిపారు. నిరంతరం అధ్యయనం చేసేవారన్నారు. త్యాగం, ధైర్యం ఉత్తమ కమ్యూనిస్టు లక్షణం అన్నారు. ఇంకా ఈ సభలో 'ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తక రచయిత పి. సోమయ్య, ఏలూరి సహచరుడు రాజారావు, సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ ఆనందా చారి, ఏలూరి చిన్న కూతురు వరలక్ష్మి, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇన్చార్జి పిట్టల రవి, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు తదితరులు మాట్లాడారు. సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బొంతు రాంబాబు,భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాస్ రావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ పాల్గొన్నారు.

## జనగణనలో ఖచ్చితత్వం, ప్రమాణాలను తూచా పాటించాలి

**ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే. ఆర్. మాధవి రెడ్డి**

**ఘనంగా సాగిన "సెన్సస్ 2027 సర్వే 2కే రన్ ర్యాలీ**

**కడప,ఏప్రిల్ 26 (ప్రజావినికిడి):** : సమాచారం సేకరణలో ఖచ్చితత్వం మరియు ప్రమాణాలను అందించడం ద్వారా.. మన దేశ భవిష్య ఆర్థిక ప్రణాళికకు చక్కటి మార్గదర్శకాలు అందుతాయని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఉదయం జిల్లా ప్రజల్లో జనగణన 2027పై విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో 5కే రన్ కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన యంత్రాంగం, కేఎంసి ఆధ్వర్యంలో.. వివిధ శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సెన్సెస్ 2027 అవగాహన కల్పించే.. 2k రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి పౌరుడు ఖచ్చితమైన వివరాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు చక్కటి మార్గదర్శనం ఏర్పడుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు జనగణనలో సక్రమంగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2027 జనాభా గణనను సమగ్రంగా డిజిటల్ విధానంలో నిర్వహించాలన్నారు. అదేవిధంగా, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ యాప్ యొక్క ముఖ్య ఫీచర్లు, వినియోగ విధానం పై ఆమె ప్రజలకు వివరించారు.




స్వీయ గణన విధానపు ప్రాముఖ్యతను, దాని ద్వారా సమయపాలన, ఖచ్చితత్వం, పారదర్శకత వంటి ప్రయోజనాలను వివరించారు.2027 జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మరియు రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు. రెండవ దశలో కుల గణన కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశను మే 1 నుంచి మే 30 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ దశలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం, అలాగే రేడియో, టెలివిజన్, స్మార్ట్ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు తదితర సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని



వివరించనున్నట్లు తెలిపారు. అలాగే, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకొనేందుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులో వుందన్నారు.కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి పచ్చ జెండా ఊపి.. సెన్సెస్ 2027 5k రన్ ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ.. పలు ప్లకార్డులు, బ్యానర్లు పాటలతో నగరంలోని పలు ప్రధాన కూడళ్ల మీదుగా 7 రోడ్ల సర్కిల్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, కడప నగరపాలక సంస్థ కమీషనర్ రాకేష్ చంద్రం, సెన్సస్ జిల్లా ఇంచార్జి మోహన్ రమణ, స్థానిక నాయకులు ఆర్.శ్రీనివాస రెడ్డి, రెడ్డెయ్య జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రజాప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులు, మెప్మా మహిళలు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

- **ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి**



**పులివెందుల ఏప్రిల్ 26**

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన,తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని,ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి దినోత్సవ వేడుకలు

**చెన్నూరు ఏప్రిల్ 26 (ప్రజావినికిడి):** మండల కేంద్రమైన చెన్నూరు బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి జయంతి దినోత్సవ వేడుకలు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజామునే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, అందమైన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్యవైశ్య కుటుంబాలు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ వేడుకలు మరింత వైభవంగా కొనసాగాయి.



## అవాకులు చవాకులు పేలితే ఊరుకోం: వైసీపీ నేతలపై మంత్రి నారాయణ ఫైర్

**చెట్లకోసం కార్పొరేషన్ నుంచి ఒక్క పైసా ఖర్చు చేయలేదు**

**వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయటం తగదు**

**ప్రతిపక్షాలకు మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్**

**నెల్లూరు ఏప్రిల్ 26 (ప్రజావినికిడి):** :అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్న వైఎస్సార్సీపీ అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు .ప్రతిపక్షం ఎన్ని కుట్రలు పన్నినా అభివృద్ధిని అడ్డుకోలేదని స్పష్టం చేసారు .ఆదివారం నగరంలోని మూడవ డివిజన్ లో పర్యటించిన మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.అభివృద్ధిపై వైఎస్సార్సీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు.ఎండ తీవ్రతను 2 డిగ్రీలు తగ్గించేందుకు ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు నాటాలని సంకల్పించాననన్నారు.ఇందుకోసం కార్పొరేషన్ నుంచి ఒక్క పైసా ఖర్చు చేయకుండా దాతల ద్వారా నిధులు సేకరించామని స్పష్టం చేశారు. కేవలం చెట్ల కోసమే ఒక దాత 2 కోట్లు ఇచ్చారని,చెట్లు ,ట్రీ గార్డులు కూడా తన స్నేహితులే అందజేస్తున్నారని తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తన మిత్రుల సహాయం అడుగుతున్నది తన ఇంటి కోసం కాదని ,తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిటీ అభివృద్ధి కోసమేనని పేర్కొన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు



తెస్తూ వీఆర్ హై స్కూల్ను రోల్ మోడల్గా తీర్చిదితే దానిపైనా విమర్శలు చేయటం సబబు కాదన్నారు .విఆర్సీ లో విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం ప్రభుత్వం అమలు చేస్తుంటే ,ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ నారాయణ గ్రూప్స్ ద్వారా ఉచితంగా ఇస్తున్నామని వెల్లడించారు.వీఆర్సీకి నారాయణ విద్యాసంస్థలనుంచే తొలుత పదిబస్సులు కేటాయించటం జరిగిందని,వాటి నిర్వహణ ఖర్చుకూడా తన పిల్లలే భరిస్తున్నారన్నారు .సీఎస్సార్ ఫండ్స్ ద్వారా యూనియన్ బ్యాంకు ఇచ్చిన నాలుగు బస్సుల నిర్వహణకు నెలకు 67 వేల రూపాయలు ,మిగిలిన ఆరు బస్సులకు నెలకు లక్షా పదిహేను వేల నిర్వహణ ఖర్చు నారాయణా విద్యాసమస్తే బరిస్తోందని గుర్తుచేశారు .సీఎస్సార్ ఫండ్ తో పాటు ఆదాయంలో కొంత పేదలకు కేటాయించమని తానా పిల్లలకు చెప్పానన్నారు .పేదరికం వల్ల తాను నడిచి బడికి వెళ్ళేవాడినని తెలిపారు .పేద విద్యార్థుల కష్టాలు తెలిసిన వాడిగా 5 కోట్ల సొంత నిధులతో 7900 సైకిళ్లను పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు .ఇవన్నీ ఇప్పటివరకూ చెప్పుకోలేదన్నారు .నిరుపేద పిల్లలకోసం ప్రభుత్వ స్కూల్స్ ని బాగు చేస్తుంటే ఓర్వ లేక అడ్డు తగలటం అవాకులు చెవాకులు పేలటం ఆవేదన కలిగిస్తోందన్నారు .నేను తప్పు చేయను ,చేయాల్సిన అవసరం నాకు లేదని ,విమర్శకులకు సమాధాధానం చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదన్నారు .తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు వాస్తవాలు తెలియాలి కాబట్టే చెబుతున్నానన్నారు .ఎవరెన్ని కుట్రలు చేసినా అభివ్రుద్దే అజెండాగా ముందుకు సాగుతానని స్పష్టం చేసారు. రాజకీయాల్లో అంతర్గత ఆధిపత్య పోరు సహజమే అన్నారు .దాన్ని బూతద్దంలో చూడవద్దని హితవు పలికారు.వ్యక్తిగతంగా వ్యక్తులను టార్గెట్ చేస్తూ మీడియా ,సోషల్ మీడియా కథనాలు ఇవ్వటం బాధాకరమన్నారు .నిజాలు ఉంటే నిర్భయంగా ఇవ్వండి తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామని అన్నారు .ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడి మోసపోవద్దన్నారు .కాస్త ఓపిక పడితే పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ నందన్,మేయర్ సుజాత అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి,nagara పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,శ్రీకాళహస్తి పాలకమండలి సభ్యురాలు కొమ్మరి విజయమ్మ, డివిజన్ కో బీఎల్సీ జాన్సీ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# ఉద్ధవ్ 'సేన'లో మళ్లీ చీలిక సంకేతాలు.. బీజేపీ నేతలతో ఎంపీల సమావేశాలు

**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మరో చీలిక ఎదుర్కోనున్నట్లు కనిపిస్తున్నది. ఆయన పార్టీకి చెందిన కొందరు ఎంపీలు బీజేపీ నేతలతో సమావేశం కావడం అనుమానాలకు తావి స్తున్నది. మరాఠ్వాడా ప్రాంతంలో ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేత, మూడుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సంజయ్ జాదవ్, ముంబైలోని ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీలో జరిగిన కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు. అలాగే సేనా భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సభ్యుల మరో సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. దీంతో సంజయ్ జాదవ్ గైర్హాజరు పార్టీ వర్గాల్లో ఆందోళనలు రేకెత్తించింది. అప్పటి నుంచి ఆయన అందుబాటులో లేరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, శివసేన (యూబీటీ)కి చెందిన హింగోలి నియోజకవర్గం ఎంపీ నాగేష్ పాటిల్ అష్టికర్, యవత్మల్-వషీం నియోజకవర్గం ఎంపీ సంజయ్ దేశ్‌ముఖ్ కలిసి ఇటీవల కేంద్ర మంత్రి ప్రతాపరావు జాదవ్ ఢిల్లీలో ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను సంజయ్ జాదవ్ ఢిల్లీలో కలిసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఏదో రాజకీయ మంతనాలు జరుగుతున్నాయన్న ఊహాగానాలకు మరింత బలం చేకూ రింది. మరోవైపు శివసేన (యూబీటీ) అగ్రనాయకత్వం, ఆ పార్టీ ఎంపీల మధ్య



సమన్వయం లేనట్లు తెలుస్తున్నది. దీని పట్ల కొందరు ఎంపీలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనకు ఇది కారణమని వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎంపీలు చూస్తున్నట్లు తెలుస్తున్నది.

## కూలీలపై పోలీస్ అధికారి కాల్పులు.. ఒకరు మృతి, మరొకరికి గాయాలు



**న్యూఢిల్లీ:** ఒక పోలీస్ అధికారి కొందరు కూలీలపై కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో ఒక కూలీ మరణించాడు. మరో కూలీ గాయపడ్డాడు. కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. పారిపోయిన ఆ పోలీస్ అధికారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ద్వారకాలోని జాఫర్‌పూర్ కలాన్ ప్రాంతంలో కొన్ని కూలీల కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కొందరు కూలీలు పార్టీ చేసుకున్నారు. కాగా, ఆ కూలీలు పెద్దగా శబ్దాలు చేయడంతో సమీపంలో నివసించే పోలీస్ అధికారి అక్కడకు వచ్చాడు. ఈ సందర్భంగా వారితో వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ఆ పోలీస్ అధికారి తన వద్ద ఉన్న రివాల్వర్‌తో కూలీల గుంపుపై కాల్పులు జరిపాడు. ఇద్దరు కూలీలు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఒక కూలీ మరణించాడు. మరోవైపు కాల్పుల సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీలపై కాల్పులు జరిపిన తర్వాత పారిపోయిన పోలీస్ అధికారి కోసం బృందాలు వెతుకుతున్నాయని పోలీస్ అధికారి తెలిపారు.

## దేవుడి ఊరేగింపు సందర్భంగా కూలిన వంతెన.. తర్వాత ఏం జరిగిందంటే



**బెంగళూరు:** దేవుడి ఊరేగింపు సందర్భంగా చిన్న కాలి వంతెన కూలింది. దీంతో దేవుడి పల్లకీ మోస్తున్న వారితో సహా కొందరు భక్తులు కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా మూడ్‌బిద్రి సమీపంలో ఈ సంఘటన జరిగింది. పుచ్చెమొగరులోని బావడ బైలు వద్ద ధర్మనేమ ఉత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా తాకోడే బార్కే దేవతల ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగించారు.

కాగా, 50 ఏళ్లనాటి పురాతన కాలి వంతెన మీదుగా దేవుడి ఊరేగింపు వెళ్లింది. అయితే మేళతాళాలు దాటిన తర్వాత ఆ వంతెన కూలిపోయింది. దీంతో దేవుడి పల్లకీ మోస్తున్న వారితో సహా వెనుక ఉన్న భక్తులు కింద పడిపోయారు. కాంక్రీట్, రాళ్లు పడటంతో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ వంతెన కూలిన ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బర్త్ డే పార్టీలో కేక్ పూయడంపై వివాదం.. కాల్పుల్లో ముగ్గురు మృతి

**లక్నో:** బర్త్ డే జరుపుకున్న వ్యక్తి ముఖానికి కేక్ పూయడంపై వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో పుట్టిన రోజు జరుపుకున్న వ్యక్తి గన్‌తో కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖుర్జా నగర్ ప్రాంతానికి చెందిన జీతు సైని శనివారం రాత్రి ఒక జిమ్‌లో తన పుట్టిన రోజు వేడుక జరుపుకున్నాడు. బర్త్ డే వేడుకలో పాల్గొన్న అమర్‌దీప్ సైని అతడి ముఖానికి కేక్ పూశాడు. దీంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. కాగా, అమర్‌దీప్ సైని బంధువులైన



మనీష్ సైని, ఆకాష్ సైని ఈ వివాదంలో జోక్యం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన జీతు సైని గన్ తెచ్చి వారిపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత తన అనుచరులతో కలిసి అక్కడి నుంచి పారిపోయాడు. కాల్పుల్లో గాయపడిన అమర్‌దీప్, మనీష్, ఆకాష్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ ముగ్గురు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందం కూడా అక్కడకు చేరుకుని ఆధారాలు సేకరించింది.

# పార్టీ మారిన ఎఫెక్ట్.. 18 లక్షల మంది ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లను కోల్పోయిన రాఘవ్ చద్దా




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నాయకుడు, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలో చేరడం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత ఆప్తుడిగా, పార్టీలో నంబర్ టూ నాయకుడిగా చలామణి అయిన చద్దా, ఏప్రిల్ 24, 2026న తనతో పాటు మరో ఆరుగురు రాజ్యసభ సభ్యులను తీసుకుని కమలం గూటికి చేరడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఆమ్ ఆద్మీ పార్టీలో అవినీతి పెరిగిపోయిందని, అక్కడ కొనసాగడం తన వల్ల కాదంటూ ఆయన పార్టీ మార్పుపై వివరణ ఇచ్చినప్పటికీ, ఈ పరిణామం ఆయన వ్యక్తిగత ఇమేజ్‌పై, ముఖ్యంగా సోషల్ మీడియాలో తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది.

రాఘవ్ చద్దా బీజేపీ కండువా కప్పుకున్న కేవలం 48 గంటల వ్యవధిలోనే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఫాలోవర్లు భారీ సంఖ్యలో వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. యువతలో, ముఖ్యంగా జెన్-జీ ఓటర్లలో విశేషమైన క్రేజ్ ఉన్న చద్దా నిర్ణయాన్ని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ మారకముందు ఆయనకు సుమారు 1.46 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, బీజేపీలో చేరిన మరుసటి రోజే దాదాపు 10 లక్షల ఫాలోవర్లను కోల్పోగా.. 48 గంటల్లో దాదాపు 18 లక్షల మంది ఆయన్ని అన్‌ఫాలో చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సోషల్ మీడియా చరిత్రలో ఒక రాజకీయ నాయకుడు ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎత్తున ఫాలోవర్లను కోల్పోవడం అరుదైన విషయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువత సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున 'అన్‌ఫాలో' క్యాంపెయిన్ నిర్వహించడం ఆయన పాపులారిటీకి పెద్ద దెబ్బగా పరిణమించింది. ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఆయనను ఆరాధించిన అభిమానులు, ఇప్పుడు ఆయన తీసుకున్న రాజకీయ నిర్ణయాన్ని ఒక అవకాశవాద చర్యగా భావిస్తూ తమ నిరసనను డిజిటల్ రూపంలో తెలియజేస్తున్నారు. ఈ పరిణామం రాఘవ్ చద్దా రాజకీయ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఉత్కంఠ ఇప్పుడు అందరిలోనూ నెలకొంది.

## రాహుల్, అఖిలేష్ దిష్టిబొమ్మల దహనం.. బీజేపీ మహిళా ఎమ్మెల్యేకు కాలిన గాయాలు



**లక్నో:** మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించడంపై బీజేపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అయితే మంటలు అంటుకుని బీజేపీ మహిళా ఎమ్మెల్యేకు కాలిన గాయాలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రాయిచ్‌లో ఈ సంఘటన జరి గింది. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో 'మహిళా జనాక్రోష్ మార్చ్' నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మలకు బీజేపీ మహిళా ఎమ్మెల్యే అనుపమ జైస్వాల్ నిప్పు అంటించారు. కాగా, ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో బీజేపీ మహిళా ఎమ్మెల్యే అనుపమ జైస్వాల్ ముఖానికి మంటలు అంటుకున్నాయి. ఆమె నుదుటిపై కాలిన గాయాలయ్యాయి. ఆమె తలమీద జుట్టులో కొంతభాగం కాలిపోయింది. మరోవైపు పక్కనే ఉన్న స్పందించారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబుపై సీఎం సీరియస్

### 'టోల్‌గేట్ సిబ్బందిపై దాడి' ఘటనపై అసహనం

### ఎమ్మెల్యే అక్కడే ఉండి కూడా.. అనుచరులను నిలువరించకపోవడం సరికాదని ఆగ్రహం



**అమరావతి, ఏప్రిల్ 26(ప్రజావినికిడి):** టోల్‌గేట్ సిబ్బందిపై కల్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు అనుచరులు దాడి చేయడంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. చిన్న చిన్న విషయాలకు చిరుద్యోగులపై దాడి చేయడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. దాడి సమయంలో అక్కడే ఉండి కూడా ఎమ్మెల్యే తన అనుచరులను నిలువరించకపోవడం సరికాదని, ఇలాంటి చర్యలు అటు పార్టీ ప్రతిష్టను, ఇటు ప్రభుత్వ పరువును దెబ్బతీస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెబుతున్నా ఎమ్మెల్యేల తీరులో మార్పు రావడం లేదని, ఇకపై ఇలాంటివి పునరావృతమైతే పార్టీపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టోల్‌గేట్ సిబ్బందిపై దాడికి దిగిన సురేంద్రబాబు అనుచరులపై కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె-తిరుపతి రహదారిపై గండబోయినపల్లె వద్ద టోల్‌గేట్ సిబ్బందితో శనివారం ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరులు, ఎస్కార్ట్ సిబ్బంది వాగ్వాదానికి దిగి, దాడి చేసిన విషయం విదితమే. 'ఎమ్మెల్యే వాహనాన్నే ఆపుతారా?' అంటూ వీరంగం చేశారు. ఘటనపై విచారణ చేసి, నివేదిక ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు.

# మీరే పొడిచారు - మీరేం పీకారు

## : మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే!

**మెదక్ ఏప్రిల్ 26(ప్రజావినికిడి):**

అది బహిరంగ వేదిక. చుట్టు ప్రజలు ఉన్నారు. వీరితో పాటు మీడియా కెమెరాలు కూడా చూస్తున్నాయి. ఆ సమయంలో ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన మంత్రి.. అంతే హుందాగా వ్యవహరించాల్సిన మహిళా ఎమ్మెల్యే గాడి తప్పారు. చిన్న మాట పెద్దదైంది.. పెద్ద మాట పరుష వ్యాఖ్యలకు దారి తీసింది. కలెక్టరు, ఎస్పీ, జిల్లా ప్రజాప్రతినిధుల సమక్షంలోనే మీరు ఏం పొడిచారు..? అని మహిళా ఎమ్మెల్యే నిలదీయగా.. మీరేం పీకారు? అంటూ... సదరు మంత్రి నిలదీశారు. ఇద్దరి మధ్య వివాదం తారస్థాయికి చేరింది. కలెక్టరు, ఎస్పీ జోక్యం చేసుకున్నా.. ఆగలేదు. చివరకు ఆవేశకావేశాలతో ఇరువురు స్టేజీదిగి వెళ్లిపోయారు. దీంతో అసలు కార్యక్రమం అటకెక్కింది. తెలంగాణలోని మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మంత్రి వివేక్ వెంకట స్వామి శనివారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను తీసుకువచ్చారు. ఇదేసమయంలో బహిరంగ సభను కూడా ఏర్పాటు చేశారు. మంత్రి వేదిక ఎక్కిన ఐదు నిమిషాలకు బీఆర్ ఎస్ నాయకురాలు, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కూడా




వేదిక ఎక్కారు. ఈ సమయంలో మంత్రి మాట్లాడేందుకు లేవగా.. ఆమె జోక్యం చేసుకున్నారు. --మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. గుర్తుందా-- అని ఆమె ప్రశ్నించారు. దీంతో మంత్రి స్పందిస్తూ.. --అన్నీ గుర్తున్నాయి. మీరు చేసిన వాగ్దానాలు.. మీరు ఇచ్చిన హామీలుకూడా గుర్తున్నాయి-- అని వ్యాఖ్యానించారు. ఇలా ఒకరినొకరు రెచ్చగొట్టుకున్నారు. ఈ క్రమంలో మంత్రి వివేక్.. మాజీ సీఎం కేసీఆర్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి.. మా నెత్తిన పెట్టిపోయారని.. వ్యాఖ్యానించారు. దీంతో సునీతా లక్ష్మారెడ్డి కూడా మీరు మాత్రం తక్కువ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులను ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని.. చచ్చిపోయినా పట్టించుకునే తీరిక లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. దీంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి.. వివేక్.. --ఇదంతా మీవల్లే జరిగింది. ఆర్టీసిని కూడా అప్పుల్లో ముంచారు. మీ వల్లే ప్రజలు గోస పడుతున్నారు-- అంటూ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మీరేం పొడిచారు.. వచ్చి అని సునీత ప్రశ్నించగా.. పదేళ్లు అధికారంలో ఉండి మీరేం పీకారు? అంటూమంత్రి రివర్స్ అయ్యారు.

ఈ వివాదం నేపథ్యంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఇక, లబ్ధి దారులు ఏం జరుగుతుందో అనే బెంగతో బిక్కు బిక్కు మంటూ గడిపారు. వేదికపైనే ఉన్న కలెక్టర్ జోక్యం చేసుకుని వారించే ప్రయత్నం చేసినా.. మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే ఎవరూ వెనక్కి తగ్గలేదు. దీంతో ఎస్పీ కూడా జోక్యం చేసుకున్నా.. పరిస్థితి చల్లబడలేదు. ఒక దశలో ఎమ్మెల్యేను అరెస్ట్ చేయొచ్చన్న ప్రచారం కూడా జరిగింది. కానీ, అలాంటిదేమీ లేకుండా..ఇరువురూ వేదిక దిగి చరచరా నడుస్తూ వెళ్లిపోయారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# "నీ గుట్టు అంతా నాకు తెలుసు": బుడ్డోడికి ఇషాన్ కిషన్ వార్నింగ్



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా శనివారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన శతకాలలో ఒకటిగా తన పేరును లిఖించుకున్నాడు. మొత్తం 37 బంతుల్లో 103 పరుగులు చేసిన వైభవ్ ఇన్నింగ్స్ సాయంతో రాజస్థాన్ రాయల్స్ 228 పరుగుల భారీ స్కోరు సాధించింది.

అయితే ఇంతటి భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఛేదించింది. ఇషాన్ కిషన్ కేవలం 31 బంతుల్లో 74 పరుగులతో విధ్వంసం సృష్టించగా.. అభిషేక్ శర్మ (57) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరి ధాటికి సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ జరిగింది. చిన్న వాడైన వైభవ్ అద్భుత బ్యాటింగ్‌ను ఇషాన్ అభినందిస్తూనే.. సరదాగా అతడిని హెచ్చరించాడు. ఇషాన్ కిషన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "వైభవ్ ఆడుతున్న తీరు చూస్తుంటే భయం వేసింది. అతను మరో రెండు ఓవర్లు క్రీజులో ఉండి ఉంటే స్కోరు 258కి చేరుకునేది. సాకిబ్ హుస్సేన్ అతడిని ఔట్ చేయడంతో మేము ఊపిరి పీల్చుకున్నాం. అతను బ్యాటింగ్ చేస్తున్న పిచ్చి వేగం గురించి మాట్లాడుతూ.. వచ్చేసారి మా జట్టుతో ఆడేటప్పుడు కొంచెం నెమ్మదిగా ఆడమని చెప్పాను. నీ రహస్యాలన్నీ, నీ ఇన్‌సైడ్ స్టోరీలన్నీ నాకు తెలుసు అని అతడిని సరదాగా ఆటపట్టించాను" అని జియో హాట్‌స్టార్‌తో జరిగిన చర్చలో వెల్లడించాడు.

ఇదే క్రమంలో ఇషాన్ కిషన్ తన టీమిండియా రీ-ఎంట్రీ గురించి కూడా మాట్లాడాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ తరఫున 500కు పైగా పరుగులు చేసి, మళ్లీ జాతీయ జట్టులోకి రావడం గురించి వి రిస్తూ.. జట్టులో చోటు కోల్పోయినప్పుడు ఏడవడం లేదా బాధపడటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నాడు.

# వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ నుంచి ఔట్, అసలు కారణం..



సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పై బిగ్ అప్డేట్. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ జోరు మామూలుగా లేదు. సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. 15 ఏళ్ల వయసులో రికార్డుల మోత మోగిస్తూ.. క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలు అందుకుంటున్న వైభవ్ సూర్యవంశీ తీవ్రంగా గాయపడ్డాడు. టీం సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ గాయం పైన బిగ్ అప్డేట్ వచ్చింది.సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో వైభవ్ సూర్యవంశీ మరో సెంచరీ నమోదు చేసాడు. ఐపీఎల్ హిస్టరీలో ఇది మూడో ఫాస్టెస్ట్ సెంచరీ. కానీ ఆ తర్వాత ఫీల్డింగ్ చేస్తూ వైభవ్ సూర్యవంశీ గాయ పడ్డాడు. తొడ కండరాలు పట్టేయడంతో నొప్పితో బాధపడ్డాడు. సహాయక సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాడు. వైభవ్ ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో ఉన్నాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన ఓవర్ పిచ్ బంతిని ఇషాన్ కిషన్ కవర్స్ దిశగా భారీ షాట్ ఆడాడు. ఆ బంతిని అడ్డుకోవడానికి సర్కిల్ లోపల ఉన్న వైభవ్ సూర్యవంశీ వెనక్కి పరిగెత్తాడు. అయితే బంతిని వెంబడిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అతనికి హామ్‌స్ట్రింగ్ పట్టేసింది. వెంటనే నడవలేక మైదానంలోనే కూలబడిపోయాడు.వైభవ్ ఇబ్బంది పడటం చూసి వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. కానీ నొప్పి తీవ్రంగా ఉండటంతో అతను లేచి నడవలేకపోయాడు. కనీసం అడుగు తీసి అడుగు వేయడానికి కూడా ఇబ్బంది పడటంతో, సపోర్ట్ స్టాఫ్ అతనిని భుజాల మీద మోసుకుంటూ మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. సెంచరీ హీరో ఇలా వెళ్లడం ఎవరికీ నచ్చలేదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్..278 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసం సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే వైభవ్ సేవలు చాలా అవసరం. ఈ హామ్‌స్ట్రింగ్ గాయం తీవ్రమైనది అయితే.. వైభవ్ కనీసం 2-3 వారాల పాటు ఆటకు దూరం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# కొంపముంచిన జడేజా.. బుడ్డోడి శతకం వృథా



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలుపొందింది. శనివారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సెంచరీ వృథా అయ్యింది.

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ రాయల్స్ ఓటమి పాలైంది. రవీంద్ర జడేజా ఘోర తప్పిదంతో పాటు లోయార్డర్ బ్యాటింగ్ వైఫల్యం రాజ స్థాన్ రాయల్స్ విజయవకాశాలను దెబ్బతీ సింది. చెలరేగిన ఇషాన్..229 పరుగుల భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (31 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 74), అభిషేక్ శర్మ(29 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 57) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. నితీష్ కుమార్ రెడ్డి(18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ రెండేసి వికెట్లు తీయగా.. డొనోవన్ ఫెర్రీరా ఒక వికెట్ తీసాడు.అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 103)సెంచరీతో చెలరేగగా.. ధ్రువ్ జురెల్(35 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో రాణించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(2/38) రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, సాకిబ్ హుస్సేన్, నితీష్ కుమార్ రెడ్డి, ప్రఫుల్ హింగేలు తలో వికెట్ తీసారు.కొంపముంచిన జడేజా..229 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఔటవ్వగా.. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జట్టును ఆదుకున్నారు. అయితే 30 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద తుషార్ పాండే బౌలింగ్‌లో అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస జడేజా వదిలేసాడు.

# అర్ధ శతకంతో మెరిసిన తమిళ తంబీ.. గుజరాత్‌కు నాలుగో విజయం..



పంతొమ్మిదో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ హ్యాట్రిక్ ఓటమి తప్పించుకుంది. చెపాక్ స్టేడియంలో రబడ (3-25) విజృంభణతో చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోర్ కొట్టనివ్వని గుజరాత్.. మోస్తరు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మన్ గిల్(33) శుభారంభంతో విజయానికి బాటలు వేయగా.. జోస్ బట్లర్(39 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో 8 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ ఈ ఎడిషన్‌లో నాలుగో విజయం నమోదు చేసింది.

మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ముంబై, ఆర్సీబీ చేతుల్లో చిత్తైన గుజరాత్ చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను దారుణంగా ఓడించింది. తొలు త సీఎస్కేను 158కే కట్టడి చేసిన గుజరాత్.. మోస్తరు ఛేదనను గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మన్ గిల్(33)లు దూకుడుగా ఆరంభించారు. వీరిద్దరి జోరుతో గుజరాత్ పవర్ ప్లేలో 55 రన్స్ కొట్టింది. కానీ నూర్ అహ్మద్ ఓవర్లో గిల్‌ను శాంసన్ స్టంపౌట్ చేయగా తొలి వికెట్ పడింది. అనంతరం జోస్ బట్లర్(39 నాటౌట్), సుదర్శన్ జోరు కొనసాగించారు.లోకల్ బాయ్ సుదర్శన్ తన స్టయిల్ ఆటతో అర్ధ శతకం బాదేసి గుజరాత్ గెలుపు ఖాయం చేశాడు. బట్లర్ అండగా తమిళ తంబీ చెలరేగడంతో చెన్నై బౌలర్లు వికెట్ తీయలేక అపసోపాలు పడ్డారు. నూర్ ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్ బాదిన సుదర్శన్ .. గుర్జప్‌నీత్ వేసిన 16వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. విజయానికి ఐదు పరుగుల దూరంలో అకీల్ హొసేన్ ఓవర్లో సుదర్శన్ ఔటైనా.. సిక్సర్‌తో లాంఛనం ముగించిన బట్లర్ 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.చెన్నైని ఆదుకున్న గైక్వాడ్పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు.రబడ, సిరాజ్ ధాటికి 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు

ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే

స్కోరందించాడు గైక్వాడ్.

# సఫారీలను హడలెత్తించిన దీప్తి.. నాలుగో టీ20లో భారత్‌దే విజయం..!

దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్‌లో భారత మహిళల జట్టు ఎట్టకేలకు బోణీ కొట్టింది. హ్యాట్రిక్ ఓటములతో ట్రోఫీ సమర్పించుకున్న టీమిండియా.. నాలుగో టీ20లో ఆతిథ్య జట్టుకు షాకిచ్చింది. దీప్తి శర్మ(36 నాటౌట్, 5-19) ఆల్‌రౌండ్ షోకు జెమీమా రోడ్రిగ్స్(43) కీలక ఇన్నింగ్స్ తోడవ్వగా సఫారీలపై 14 పరుగుల తేడాతో గెలుపొంది పరువు కాపాడుకుంది. ఈ విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన వైట్‌వాష్ తప్పించుకుంది.



పొట్టి ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌లో భారత మహిళల జట్టు తొలి విజయంతో మురిసింది. దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్ కోల్పోయిన టీమిండియా ది వాండర్స్ స్టేడియంలో పంజా విసిరింది. తొలుత జెమీమా రోడ్రిగ్స్(43), దీప్తి శర్మ(36 నాటౌట్), రీచా ఘోష్(34 నాటౌట్)ల మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. అనంతరం దక్షిణాఫ్రికాను 171కే కట్టడి చేసింది. బ్యాటుతో రాణించిన దీప్తి బంతితోనూ చెలరేగుతూ ఐదు వికెట్ల ప్రదర్శన చేసింది. ఫామ్‌లో ఉన్న లారా వొల్వార్డ్(18)ను ఔట్ చేసి క్రాంతి గౌడ్ బ్రేకివ్వగా.. దీప్తి శర్మ తిప్పేయడంతో సఫారీ మిడిలార్డర్ పెవిలియన్ బాట పట్టింది. తంజిబ్ బ్రిట్స్(30) దూకుడుకు చరణి చెక్ పెట్టింది. డేంజరస్ సునే లుస్(40), అనెరీ డెర్క్‌సెన్(9), రెనెకే(21) అయబొగ ఖాకా(1), సెఖుఖునే(4)లను ఔట్ చేసిన దీప్తి తొలిసారి టీ20ల్లో ఐదు వికెట్లు పడగొట్టింది. దాంతో, 14 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ పరాజయాలకు ముగింపు పలికింది. ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ సోమవారం బెనోనిలోని విల్లోమూరే పార్క్‌లో జరుగనుంది.

# చెన్నైని ఆదుకున్న గైక్వాడ్.. నాలుగో విజయం ఎవరిదో..!

పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు. 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే స్కోరం దించాడు.సొంత మైదానంలో దంచేస్తాం నుకుంటే చెన్నై సూపర్ కింగ్ హిట్టర్లలు వరసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. టాస్ ఓడిన జట్టుకు శుభారంభం ఇస్తారనుకుంటే పేసర్ రబడ (3-25) ధాటికి గత మ్యాచ్ శతక వీరుడు సంజూ శాంసన్(11) ఔటవ్వగా.. కొత్త కుర్రాడు ఉర్విల్ పటేల్(4)ను సైతం రబడ వెనక్కి పంపాడు. ఫామ్‌లో ఉన్న సర్ఫరాజ్ ఖాన్(0)ను సిరాజ్ .. డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చారు. అంతే..



మైదానంలో నిశబ్దం ఆవహించింది. చూస్తుండగానే నాలుగు వికెట్లు పడిన వేళ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్), శివం దూబే(22)లు ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ భాగస్వామ్యంగుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గైక్వాడ్, దూబేలు పెద్ద షాట్లకు యత్నించలేదు. ఒక్క బౌండరీ రాకపోవడంతో నెట్‌రన్‌రేటు నాలుగు లోపే ఉంది. అయితే.. హోల్డర్ వేసిన 12వ ఓవర్ చివరి బంతికి దూబే బౌండరీతో స్కోర్ యాభై దాటింది. ఆ తర్వాత అర్షద్ ఓవర్లో గేర్ మార్చిన గైక్వాడ్ రెండు సిక్సర్లతో ఊపు తెచ్చాడు. రషీద్ ఓవర్లో దూబే 4, 6 గైక్వాడ్ బౌండరీతో 21 రన్స్ పిండుఉకన్నారు.

అయితే.. అర్షద్ సూపర్ డెలివరీకి దూబే ఆఫ్ స్టంప్ ఎగిరిపోవడంతో తెరపడింది.

# వైభవ్ ఆట నచ్చింది.. ఇప్పుడు అతడే నా ఫేవరెట్ ప్లేయర్..

ఐపీఎల్లో రెండో శతకంతో రికార్డు నెలకొల్పిన వైభవ్ సూర్యవరి అభిమానులు పెరిగిపో తున్నారు. తొలి బంతి నుంచే విరుచుకుపడే ఈ హిట్టర్ ఆటకు ఫిదా అవుతున్న దిగ్గజాలు 'వారెవ్వా .. ఏమన్న ఆడుతున్నాడా' అని ప్రశ ంసలు కురిపిస్తున్నారు. తన దూకుడైన ఆటతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్ల మనసులు గెలుచకుంటున్న వైభవ్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం అభిమానిగా మాాడు. శనివారం జైపూర్ 36 బంతుల్లోనే శతకం బాదిన ఈ చిచ్చరపిడుగు ఆటపై కమిన్స్ ప్రశం సలు కురిపించాడు.పంతొమ్మిదో సీజన్‌లో విధ్వంసక ఆటతో ప్రపంచ స్థాయి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. దూకుడే మంత్రగా ఆడుతూ రాజస్థాన్ రాయల్స్‌కు మెంపు ఆరంభాలిస్తున్న ఈ కుర్రాడి ఆటకు తాను వీరాభిమానినిఇ అయ్యానంటున్నాడు కమిన్స్. జైపూర్‌లో వైభవ్ కళ్లారా చూసిన ప్యాటీ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ నా కొత్త ఫేవరెట్ ప్లేయర్ వైభవ్ అని



పేర్కొన్నాడు.'వైభవ్ నా కొత్త ఫేవరెట్ క్రికెటర్. అతడు బంతిని బలంగా కొడుతున్నాడు. అతడి ఆట చూడడం చాలా అద్భుతంగా అనిపించింది. బౌలర్లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలి. బౌలింగ్ లయ తప్పితే బంతి ఎక్కడికో వెళ్తుంది. వైభవ్ ఆట నన్ను ఆకట్టుకుంది. అతడు కెరీర్‌ను చాలా గొప్పగా మొదలెట్టాడు. వైభవ్ ఆడే విధానం నాకు చాలా నచ్చింది. అతడు మ్యాచ్‌ను చేతుల్లోంచి లాగేసుకుంటాడు' అని కమిన్స్ వైభవ్‌పై ప్రశంసలు కురిపించాడు.వైభవ్ సెంచరీ వృథాపంతొమ్మిదో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు చూపిస్తోంది. ఉప్పల్‌లో హ్యాట్రిక్ విజయాలకు కొనసాగిం పుగా జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. వైభవ్ పిడుగల్లే విరుచుకుపడ్డారు.

# ఆటుపోట్ల మార్కెట్లో పెట్టుబడి వ్యూహాలు ఎలా

కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27)లోనూ దేశీయ స్టాక్ మార్కెట్ ఊగిసలాడుతోంది. ఈ ఊగిసలాటతో గత రెండేళ్లుగా రేసుగుర్రాల్లా పరుగెత్తిన సూచీలు ఇప్పుడు తీవ్ర ఆటుపోట్లు ఎదు ర్కొంటున్నాయి. ఈ ప్రభావం ఈక్విటీ మార్కెట్లతో పాటు ఇతర పెట్టుబడుల మార్కెట్లపైనా కనిపిస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధంతో ఇది మరింత తీవ్రమైంది. అయితే కొన్ని పెట్టుబడుల వ్యూహాల ద్వారా మదుప రులు ఈ ఆటుపోట్ల నుంచి బయటపడవచ్చు. అవేమిటంటే..లక్ష్యాలు సరిదిద్దుకోవడంచాలా మంది మదుపరులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికే కట్టుబడి ఉంటారు. పెట్టుబడుల మారె ట్లో ఇది సరైన వ్యూహం కాదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులు, ఆదాయాలు, వ్యక్తిగత బాధ్యతలకు అనుగుణంగా ఈ లక్ష్యాలనూ ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలి. ఇందుకు ఈ ఆర్థిక సంవత్సరం సరైన సమయం. ఉదాహరణకు మీ ఆర్థిక లక్ష్యం రెండేళ్ల దూరంలో ఉందనుకుందాం. ప్రస్తుత ఆటుపోట్ల నేపథ్యంలో ఈక్విటీలో భారీ పెట్టుబడులు ఏ మాత్రం సరైంది కాదు. అదే రిటైర్మెంట్ వంటి దీర్ఘకాలిక లక్ష్యాలైతే, ప్రస్తుత ఆటుపోట్లలో మంచి కంపెనీల షేర్లు కొనుగోలు చేయడం మంచిది. ఇది సంపద సృష్టికి దోహదం చేస్తుంది. అంటే సమయం, సందర్భాన్ని బట్టి ఎప్పటికప్పుడు పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా పెట్టుబడుల వ్యూహం మార్చుకోవాలి.పెట్టుబడుల కేటాయింపుఆర్థిక లక్ష్యాల సాధనలో పెట్టుబడుల కేటాయింపుదీ కీలక పాత్ర. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఒక్క ఆస్తులపైనా ముఖ్యంగా ఈక్విటీ మార్కెట్లో అధిక పెట్టుబడులు ఏ మాత్రం మంచిది కాదు. అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ సంవత్సరం మార్కెట్లు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటాయో తెలియని స్థితి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మదుపరులు తమ పెట్టుబడులను ఒకే ఆస్తుల్లో మదుపు చేయకుండా ఈక్విటీ,



రుణ పత్రాలు, బులియన్ వంటి ఆస్తుల్లోనూ పెట్టడం మంచిది. దీనివల్ల ఒక పెట్టుబడి నిరాశ పరిచినా.. ఇంకో పెట్టుబడి ఆదుకుంటుంది. దీంతో పెట్టుబడుల 'అసలు'కూ పెద్దగా ధోకా ఉండదు.ఉదాహరణకు ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నప్పుడు రుణ పత్రాల మార్కెట్ స్థిరమైన రాబడులు అందిస్తుంది. అదే అంతర్జాతీయ ఆటుపోట్లు ఎదురైతే బంగారం, వెండిలో పెట్టుబడులు 'అసలు'కు శ్రీరామ రక్ష. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలిక పెట్టుబడి లక్ష్యాలూ నెరవేరతాయి.

రుణ పత్రాల్లో పెట్టుబడులుఈక్విటీ మార్కెట్లు జోరు మీద పెద్దగా పట్టించుకోరు.

# అంజలికి కథ చెప్పేందుకు వెళ్లిన విశాల్.. 'మకుటం' కాన్సెప్ట్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'మకుటం'. ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై ఆర్.బి.చౌదరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నుంచి వస్తున్న 99వ సినిమా కావడం విశేషం. ఈ మూవీలో దుషార విజయన్, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. తంబి రామయ్య, ఐర్రె తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా అంజలి, విశాల్ ఓ కాన్సెప్ట్ వీడియోతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. డైరెక్టర్ అయిన విశాల్ అంజలి దగ్గరకి కథ చెప్పేందుకు వెళ్తాడు. ఇక కథ చెప్పండి డైరెక్టర్ గారు అని అంజలి అంటారు. ఒక అందమైన గ్రామం అని విశాల్ మొదలు పెట్టగానే.. అది ప్రొడక్షన్ వాళ్లు చూసుకుంటారు కదా.. ముందు మీరు కథ చెప్పండి అంటూ కౌంటర్ వేస్తుంది అంజలి. విశాల్ కథ చెబుతూ ఉంటే మధ్యమధ్యలో సైటైర్స్ వేస్తూ.. మేనేజర్ మంచి కథ అని చెప్పారే.. అసలు మీ వద్ద కథ ఉందా..? అని అడగడంతో విశాల్ పారిపోతాడు. రేపు వచ్చి మరో కథ చెబుదామని వెళ్లిపోయే కాన్సెప్ట్ వీడియో ఆసక్తికరంగా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది.మకుటం చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. విశాల్ దర్శకత్వ బాధ్యతలతోపాటు స్క్రీన్‌ప్లే కూడా చూసుకోనున్నాడు. విశాల్, అంజలి కాంబినేషన్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. మరి ఈ ఇద్దరు ఎలాంటి స్టోరీతో రాబోతున్నారన్నది చూడాలి. ఇందులో నెవ్వర్ బిఫోర్ నెవ్వర్ ఆఫ్టర్ అనేలా క్లైమాక్స్ ఉండబోతుందని.. ఓవైపు దర్శకునిగా, మరోవైపు నటుడిగా విశాల్ విశ్వరూపం చూపించడం ఖాయమని మేకర్స్ చెబుతున్నారు.

## ఐదు బ్రేకప్స్, వన్ సైడ్ లవ్ స్టోరీ ... బిగ్ బాస్ ఫేం అర్జున్ కళ్యాణ్ ఎమోషనల్ కామెంట్స్



సినిమాలతో కెరీర్ ప్రారంభించి, సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ కళ్యాణ్, రియాలిటీ షో 'బిగ్ బాస్ సీజన్ 6'లో పాల్గొని మరింత పాపులారిటీ సంపాదించాడు. ప్రస్తుతం పలు టీవీ కార్యక్రమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్న ఆయన తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు తన జీవితంలో ఐదు బ్రేకప్స్ జరిగాయని వెల్లడించారు. వాటిలో ఒకటి మాత్రమే పరస్పర అంగీకారంతో జరిగిన బ్రేకప్ కాగా, మిగిలినవి ఎక్కువగా వన్ సైడ్ లవ్ స్టోరీలేనని చెప్పారు. చదువుకునే రోజుల్లో కొంతమంది తనకు ప్రపోజ్ చేసినా, తాను మాత్రం సీరియస్‌గా ప్రేమించిన ఒక అమ్మాయికి తన ప్రేమను వ్యక్తం చేసినప్పటికీ, ఆమె నుంచి అంగీకారం రాలేదని తెలిపారు.ఆ ప్రేమ ఘటనకు చాలా కాలం అయిందని, ఇప్పుడు ఆ భావాలు తగ్గిపోయినా... అప్పట్లో జరిగిన సంఘటన తనకు హార్ట్ బ్రేక్ లా అనిపించిందని చెప్పారు. ఇప్పటికీ ఎక్కడో ఒకచోట ఆ వ్యక్తి గుర్తుకు వస్తుందని, అయితే గతంలో ఉన్న భావోద్వేగం ఇప్పుడు లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా ఆయన పంచుకున్నారు. తాను ప్రేమించే అమ్మాయి తనకే వచ్చి ప్రపోజ్ చేయాలని ఒక కల ఉందని, కానీ అది జరగదని భావిస్తున్నాన న్నారు. ప్రస్తుతం నిజాయితీతో ఉన్న ప్రేమ ఎక్కువగా నిలవడం లేదని, మంచి మనసుతో ఉండే అబ్బాయిలను కొందరు అభిప్రాయపడ్డారు.

## సర్కార్ సీజన్ 6'లో సందడే సందడి... మల్లారెడ్డి స్పెషల్ ఎంట్రీతో హైప్



ప్రముఖ ఓటీటీ వేదిక ఆహా ప్రత్యేక కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది. సూపర్ హిట్ సినిమాలు, ఆసక్తికర వెబ్ సిరీస్‌లతో పాటు వినోదాత్మక గేమ్ షోలతో అభిమానులను కట్టిపడేస్తోంది. ప్రస్తుతం ఆహాలో ప్రసారమవుతున్న 'సర్కార్ సీజన్ 6' మంచి విజయాన్ని అందుకుని దూసు కుపోతోంది.ఈ గేమ్ షోకు సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. తన కామెడీ టైమింగ్, చమత్కారాలతో ప్రేక్షకులను అలరిస్తూ షోను మరింత రంజుగా మార్చు తున్నారు. ఇదివరకు తొలి మూడు సీజన్లకు ప్రదీప్ మాచిరాజు హోస్ట్‌గా ఉండగా, నాలుగో సీజన్ నుంచి సుధీర్ ఎంట్రీ ఇవ్వడంతో షో మరింత పాపులర్ అయింది.'ఈసారి అంతకు మించి' అనే ట్యాగ్‌తో సాగు తున్న సీజన్ 6లో ఇప్పటికే పలువురు ప్రముఖులు పాల్గొని ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశారు. ఇప్పుడు పదో ఎపిసోడ్ కోసం విడుదలైన తాజా ప్రోమో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ ఎపిసోడ్‌లో ప్రత్యేకంగా నలుగురు ప్రముఖులు గెస్ట్‌లుగా హాజరుకానున్నారు. కమెడియన్ అలీ, బిగ్ బాస్ ఫేమ్ విష్ణుప్రియ, నటుడు శివాజీ ఈ ఎపిసోడ్‌లో పాల్గొననున్నారు. వీరితో పాటు స్పెషల్ గెస్ట్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. ఎప్పుడూ తనదైన స్టైల్, నిలవనున్నారు.

## టబు మేనల్లుడు ఫతే రంధవా హీరోగా ఎంట్రీ... దారా సింగ్ బయోపిక్‌తో అరంగేట్రం

భారతీయ చలనచిత్ర రంగంలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన సీనియర్ నటి టబు ఇప్పుడు తన కుటుంబం నుంచి మరో నట వారసుడిని పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ఆమె సోదరి, ఒకప్పటి ప్రముఖ నటి ఫరా నాజ్ కుమారుడు ఫతే రంధవా త్వరలోనే హీరోగా అరంగేట్రం చేయబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో టబు, ఫతే కలిసి దిగిన సెల్ఫీలు వైరల్‌గా మారాయి. ఈ ఫోటోల్లో వారి మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించడంతో పాటు, ఫతే లుక్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.ఫతే రంధవా మరెవరో కాదు... ప్రముఖ నటి ఫరా నాజ్, సీనియర్ నటుడు విందు దారా సింగ్ కుమారుడు. అంటే లెజెండరీ నటుడు, రెజ్లర్ దారా సింగ్ మనవడు కూడా. గత కొంతకాలంగా నటనలో శిక్షణ తీసుకుంటున్న ఫతే, తన తాత దారా సింగ్ జీవితకథ ఆధారంగా తెరకెక్కే బయోపిక్ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ విషయంలో టబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తన మేనల్లుడు కెరీర్ కోసం సరైన కథలు, దర్శకులను ఎంపిక చేసే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫతే ప్రముఖ నిర్మాణ సంస్థల వద్ద సహాయ దర్శకుడిగా పని చేసి సినీ రంగంలోని మెళకువలు నేర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.కథలు

టబు, ఫరా నాజ్ సోదరీమణులు హైదరాబాద్‌కు చెందినవారే. టబు అసలు పేరు తబస్సుమ్ ఫాతిమా హాష్మీ. హైదరాబాద్‌లో చదువుకున్న ఆమె తర్వాత ముంబైకి వెళ్లి సినీ ప్రయాణాన్ని కొనసాగించారు. మరోవైపు 1980లలో బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా వెలిగిన ఫరా నాజ్, తర్వాత కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రస్తుతం ఫరా నాజ్ తన కుమారుడు ఫతేతో కలిసి ముంబైలో నివసిస్తున్నారు. తన కుమారుడు మంచి నటుడిగా ఎదగాలని ఆమె ఆశిస్తుండగా, ఫతే కూడా తన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని



కృషి చేస్తున్నాడు. టబు అనుభవం, పరిచయాలు ఫతే కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి టబు మేనల్లుడు ఫతే రంధవా వెండితెర అరంగేట్రంపై ఆసక్తి పెరుగుతోంది

## 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ రిలీజ్ ముందుకు... కొత్త తేదీ ప్రకటించిన జీ5


బాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రాల్లో 'ది కేరళ స్టోరీ 2' ఒకటి. గతంలో వచ్చిన 'ది కేరళ స్టోరీ' చిత్రం భారీ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సున్నితమైన అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తెరకెక్కిన ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు అదే కథకు కొనసాగింపుగా దర్శకుడు కామాఖ్యా నారాయణ్ సింగ్ 'ది కేరళ స్టోరీ 2'ను మరింత లోతుగా, కొత్త కోణంలో తెరకెక్కించారు. అయితే ఈ సీక్వెల్‌కు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి స్పందన మాత్రం రాలేదు. ఇదిలా ఉండగా, ఈ సినిమా ఓటీటీ విడుదలపై తాజా అప్డేట్ వచ్చింది. ప్రముఖ వేదిక జీ5 మొదట ఈ చిత్రాన్ని మే 8న స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. కానీ తాజాగా విడుదల తేదీని మార్చి, ఒక వారం ముందుకు జరిపింది. దీంతో ఇప్పుడు ఈ చిత్రం మే 1 నుంచే ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది.

ఈ నిర్ణయం సినిమాను ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్‌గా మారింది. థియేటర్లలో మిస్సయినవారికి ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.ఈ చిత్రంలో అదితి భార్య, ఉల్కా గుప్తా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై విపుల్ షా ఈ సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ వేదికపై ఎలాంటి స్పందన దక్కించుకుంటుందో చూడాలి.ఈ చిత్రంలో గ్లామర్‌కు కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు కావడంతో నటీనటులు తమ పాత్రలను ఎంతో




నిబద్ధతతో పోషించారు. ప్రతి పాత్రలోని భావోద్వేగాలు, సంఘర్షణలను ప్రేక్షకులకు బలంగా చేరేలా వారు నటనను ప్రదర్శించారు. ప్రముఖ నిర్మాత విపుల్ షా తన సన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. కథకు తగినట్టుగా నిర్మాణ విలువలు మెరుగ్గా కనిపిస్తాయి. వివాదాలను పక్కన పెడితే, సమాజంలో జరుగుతున్న కొన్ని అంశాలను వెలుగులోకి తీసుకురావాలనే ప్రయత్నం చిత్ర బృందం నుంచి స్పష్టంగా కనిపిస్తుంది.

## తమిళ బిగ్ బాస్ విన్నర్ టాలీవుడ్ ఎంట్రీ.. 'గాడ్స్ అండ్ సోల్జర్స్' టీం క్రేజీ న్యూస్..



దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్' తమిళ, తెలుగు భాషల్లో వస్తోన్న చిత్రం . ఇప్పటికే విడుదల చేసిన మాస్ అండ్ ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ట్రైజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీతో బిగ్ బాస్ (తమిళం )విన్నర్ ఆరి అర్జునన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం.ఇందులో ఆరి అర్జునన్ పోలీస్ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో నిజాయితీ, ముక్కుసూటితో వ్యవహరించే పోలీస్ ఆఫీసర్‌గా ఆరిఅర్జునన్ కనిపించబో తున్నాడట. ఈ సినిమాతో రాజ్‌తరున్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. భరత్, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అమ్ము అభిరామి హీరోయిన్‌గా నటిస్తోంది.దర్శకుడు విజయ్ మెల్టన్ మాట్లాడుతూ.. మా ట్రైజర్‌ను విడుదల చేసి మాకు ప్రోత్సాహం అందించిన దర్శకుడు హరీష్ శంకర్‌కు ధన్యవాదాలు. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని ప్రేక్షకు లకు అందించనుంది. ఈ చిత్రంలో మంచి టాలెంటెడ్ నటీనటులు సరికొత్త అవతారంలో కనిపంచబోతున్నారన్నారని ఇప్పటికే డైరెక్టర్ విజయ్ మిల్టన్ క్లారిటీ ఇచ్చేశారు. స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా కీ రోల్‌లో నటిస్తున్నాడని కూడా చెప్పాడు. రఫ్ నోట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది.


## ధనుష్ 'కర'లో హీరోయిన్ ఎంపికపై ట్విస్ట్... ఫస్ట్ ఛాయిస్ మమితా కాదట, మరి ఎవరు?



కోలీవుడ్ స్టార్ ధనుష్, మలయాళ బ్యూటీ మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించిన తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'కర' విడుదలకు సిద్ధమవుతోంది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ధనుష్, మమితా భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ నెల 30న తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట ఎంపిక మమితా కాదని దర్శకుడు విఘ్నేష్ రాజా తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈ పాత్ర కోసం మొదట చైత్ర జె ఆచార్‌ను ఎంపిక చేసి లుక్ టెస్ట్ కూడా చేశారు. అయితే ఆమె ఇప్పటికే నటించిన 'మై లార్డ్' సినిమాలో కూడా ఇలాంటి గెటప్ ఉండ టంతో, రెండు చిత్రాల్లో ఒకే తరహా పాత్రగా కనిపిస్తుందని భావించి మార్పు చేసినట్లు తెలిపారు.ఆ తర్వాత మమితా బైజును సంప్ర దించామని, ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా 'కర'లోని పాత్ర ఉండటంతో మొదట అంగీకరిస్తుందో లేదో అను మానం కలిగిందని చెప్పారు. కానీ కథ విన్న వెంటనే ఆమె ఒప్పుకోవడం ఆశ్చర్యం కలిగించిందని దర్శకుడు వెల్లడించారు. ఇదిలా ఉండగా, తమిళ సినిమాల్లో అవకాశాల కోసం మలయాళ నటీమణులను ఎంపిక చేస్తున్నారన్న విమర్శలపై మమితా బైజు స్పందించారు. ఒక నటిగా కొత్త పాత్రలు చేయడం తన బాధ్యత అని, దర్శకుడు తన పాత్రకు సరిపో తామ నుకుంటే అవకాశం ఇస్తారని పేర్కొన్నారు. ఆ అవకాశాన్ని తన ప్రతిభతో తెలిపారు.

## 'మైసా' కోసం రష్మిక యాక్షన్ అవతారం... గిరిజన పాత్రతో కొత్త సవాల్

కన్నడ బ్యూటీగా సినీ ప్రయాణం ప్రారంభించిన రష్మిక మందన్న, 'ఛలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు పొందింది. అనంతరం 'గీతా గోవిందం', 'సరిలేరు నీకెవ్వరు' వంటి హిట్ చిత్రాలతో తన స్థాయిని మరింత పెంచుకుంది. 'పుష్ప' సినిమాలో శ్రీవల్లిగా నటించి దేశవ్యా ప్తంగా అభిమానులను సంపాదించుకుంది. తర్వా త వరుసగా భారీ ప్రాజెక్టులతో ముందుకు సాగిన రష్మిక, తక్కువ కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు అందుకుని అగ్ర కథానాయికగా నిలిచింది. వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయం ప్రారంభించిన ఆమె, విజయ్ దేవరకొండతో వివాహం అనంతరం కూడా సినిమాలతో బిజీగా కొనసాగుతోంది.ప్రస్తుతం ఒకవైపు భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' చిత్రంలో నటిస్తూనే, మరోవైపు లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పూర్తిగా భిన్నమైన గిరిజన యువతిగా కనిపించ బోతోంది. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవడం విశేషం. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యాక్షన్ ప్రధానంగా రూపొందుతోంది. సినిమాలోని పోరాట సన్నివేశాలను అత్యంత సహజంగా, ఉత్కంఠ రేకెత్తించే విధంగా రూపొందించేందుకు చిత్రబృ ందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇంద కోసం విదేశాల్లో శిక్షణ పొందిన రష్మిక, యుద్ధ విద్యల్లో కూడా నైపుణ్యం సాధించింది.ప్రస్తుతం కేరళలోని అడవుల్లో ఈ చిత్రానికి సంబంధించిన కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ నిపుణుల ఆధ్వర్యంలో సుమారు 15 రోజుల పాటు ఈ భారీ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమాలో రష్మిక రఫ్, ఇంటెన్స్ లుక్‌లో కనిపిం చబోతుందని సమాచారం. మొత్తంగా చూస్తే, ఇప్పటివరకు గ్లామర్, రొమాంటిక్ పాత్రలతో ఆకట్టుకున్న రష్మిక, 'మైసా' ద్వారా పూర్తి స్థాయి యాక్షన్ పాత్రలో మెప్పించేందుకు సిద్ధమ వుతోంది. ఈ సినిమా షూటింగ్ అప్డేట్స్ ప్రేక్షక ుల్లో భారీ అంచనాలను పెంచుతున్నాయి. ఇక భవిష్యత్తులో కూడా సమాచారం



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613